

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 14 మార్చి 2025 17 పేజీలు





# చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

- చట్టానికి లోబడి ప్రతి ఒక్కరూ ఉండాలి
- పోలీస్‌పై ఉన్న ఫ్యాషన్‌తో జాబ్‌లోకి
- కరీంనగర్ జిల్లాను సేఫ్ జోన్‌గా చేయుటకు చర్యలు
- గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం..
- కరీంనగర్ నూతన పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో

చట్టానికి లోబడి ప్రతి ఒక్కరూ ఉండాలని.. లేకుంటే ఎంతటి వారైన కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ నూతన పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు. అక్రమార్కులు, డ్రగ్స్, గంజాయిలపై ఉక్కుపాదం మోపుతానని... వాటిపై పూర్తి స్థాయిలో నిఘా వుంటుందని... రోడ్డు ప్రమాదాలపై, మహిళా భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకుంటానని... కరీంనగర్ జిల్లాను సేఫ్ జోన్‌గా మార్చుటకు కావలిసిన చర్యలు తీసుకుంటానని చెపుతున్న నూతన పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో సూర్య దిన పత్రిక ప్రత్యేక ఇంటర్వ్యూ.....

2లో

# రంగుల హోలీ.. సరదాల కేళి



- నేడు హోలీ పండుగ - ఉత్సాహంగా జరుపుకోవడానికి ఏర్పాట్లు
- తగు జాగ్రత్తలు పాటించాలంటున్న నిపుణులు

సూర్య జగిత్యాల ప్రతినిధి
(గుర్రం చంద్ర శేఖర్)

యువత ఉత్సాహంగా ఎదురుచూసే హోలీ పండుగ రానే వచ్చింది. ఈ పండుగను ఉల్లాసంగా గడపడానికి అప్పుడే ఏర్పాట్లు మొదలయ్యాయి. పట్టణ పల్లె ప్రాంతాల్లోని ప్రజలు ముఖ్యంగా యువతీ, యువకులు హోలీ పండుగ ను ఎంజాయ్ చేయడం కోసం ఏర్పాట్లలో మునిగిపోయారు. ఒక రోజు ముందే రంగుల కొనుగోలు, స్నానాలు చేయడానికి చెరువులు, కుంటల వద్ద స్థలాల పరిశీలన చేస్తూ ఎప్పుడెప్పుడు తెల్లవారుతుందా...హోలీ వేడుకల్లో కేరింతలు కొడదామా అని ఎదురు చూస్తున్నారు. హోలీ పండుగ రంగుల పండుగగా, వసంత రుతువు రాకను, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగ. ఇది ఫాల్గుణ మాసంలో చివరి పౌర్ణమి నాడు జరుపుకుంటారు. సాధారణంగా హోలీ పండుగ మార్చిలోనే వస్తుంది.

2లో

## చట్టాన్ని అతిక్రమిస్తే

# కఠిన చర్యలు తప్పవు



- చట్టానికి లోబడి ప్రతి ఒక్కరూ ఉండాలి
- పోలీస్‌పై ఉన్న ఫ్యాషన్‌తో జాబ్‌లోకి
- కరీంనగర్ జిల్లాను సేఫ్ జోన్‌గా చేయుటకు చర్యలు
- గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం..
- కరీంనగర్ నూతన పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**



కరీంనగర్ పోలీస్‌కమిషనర్ గౌస్ ఆలం బీహార్‌లోని గయాలో జన్మించారు. ఆయన ముంబై ఐఐటీలో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. 2017 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన గౌస్ అలం శిక్షణలో పరేడ్ కమాండర్‌గా వ్యవహరించి బెస్ట్ ఆల్‌రౌండర్ అవార్డు సాధించారు. ఐపీఎస్ శిక్షణ అనంతరం ఏటూరునాగారం ఏఎస్‌పీగా విధులు నిర్వహించారు. అనంతరం ఖమ్మం ఓఎస్డీగా పనిచేశారు. 2022లో ములుగు ఎస్పీగా పనిచేశారు. 2024 జనవరిలో ఆదిలాబాద్ ఎస్పీగా నియమితులయ్యారు.ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా నియమించబడ్డారు.. ఈ సందర్భంగా సూర్య దినపత్రికతో పలు విషయాలు తెలుపుతూ...

### పోలీస్ ఉద్యోగంలోకి రావడానికి కారణం..

చిన్నప్పటి నుండి పోలీస్‌పై ఉన్న ఫ్యాషన్‌తో ముంబై ఐఐటీలో మెకానికల్ ఇంజనీరింగ్ గా పూర్తి చేసుకొని 2016లో సివిల్ సర్వీస్ ఎగ్జామ్ రాయడం జరిగింది. మొదటి ప్రయత్నంలోనే జాబ్ సాధించి 2017 బ్యాచ్ లో ఐపీఎస్ శిక్షణ పొందాను..

### డ్రగ్స్ ,గంజాయిపై ఏలాంటి చర్యలు తీసుకోనున్నారు

డ్రగ్స్ ,గంజాయిపై ఎట్టి పరిస్థితుల్లో ఊపేక్షించడం జరుగదు.ప్రత్యేక నిఘా ఉంటుంది.స్పెషల్ టాస్క్ ఫోర్స్,ఆంటీ డ్రగ్ కమిటి ఏర్పాటు చేసి వాటి నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.స్కూల్స్, కాలేజీలలో డ్రగ్స్, మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టుతాము.

### ఎకనామిక్ అఫెన్స్ వింగ్ తదుపరి చర్యలపై...

భూకబ్జాదారులు,అక్రమార్కులపై కోరడ ఝులిపించడం జరుగుతుంది.చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు.ఎకనామిక్ అఫెన్స్ వింగ్ పై పూర్తి స్థాయిలో అవగాహన ఏర్పడ్డాక దృష్టిసారించడం జరుగుతుంది.

### నగరంలో ట్రాఫిక్,పార్కింగ్ సమస్యలపై...

నగరంలో జనాభా దృష్ట్యా ట్రాఫిక్ సమస్యలు ఉంటాయి.వాటిపై ఇప్పటికే సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది.పూర్తి స్థాయిలో నగర ట్రాఫిక్ సమస్యలపై రివ్యూ చేసి తగిన చర్యలు తీసుకుంటాము.పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాలు కేటయించుటకై నగర పాలక సంస్థతో చర్చిస్తాం..

### రోడ్డు ప్రమాదాల నివారణపై ఏలాంటి చర్యలు తీసుకోనున్నారు

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ప్రమాదం జరిగే చోట్లను గుర్తికి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తాము.మైనర్ డ్రైవింగ్ ,డ్రంక్ అండ్ డ్రైవింగ్ లపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాము.

### కమిషనరేట్ పరిధిలో పోలీస్ సేవలపై ...

కమిషనరేట్ పరిధిలోని పోలీసులు ప్రజలకు 24 గంటలపాటు అందు బాటులో ఉంటారు. ప్రజలందరూ పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి. పోలీస్ సేవలపై ఫీడ్ బ్యాక్ కొరకు పోలీస్ స్టేషన్ లలో క్యూ ఆర్ కోడ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా పోలీస్ సేవలు ఏ విధంగా ఉన్నాయో సమీక్షించడం జరుగుతుంది. కరీంనగర్ జిల్లాను ప్రజలకు సేఫ్ జోన్ గా ఉండేలా చర్యలు తీసుకుంటారు

### సీసీ కెమెరాలు వినియోగంపై...

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. కమిషనరేట్ లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చేస్తాం. అన్ని సీసీ కెమెరాలు వినియోగంలోకి తీసుకువస్తాం..

### సైబర్ నేరాలపై చర్యలు....

కరీంనగర్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టిసారించడం జరుగుతుంది.ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తాం.

### మహిళల భద్రతకు ఏలాంటి చర్యలు చేపట్టనున్నారు...

మహిళల భద్రతకు ప్రాధాన్యం కల్పిస్తాం. షీ టీం లను పకడ్బందీగా కొనసాగిస్తాం. పెట్రోలింగ్ వ్యవస్థ నిరంతరం కొనసాగుతుంది. మహిళలకు ఇబ్బందులు కలిగకుండా తగు చర్యలు తీసుకుంటాము

# రంగుల హోలీ....సరదాల కేళి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రహ్లాదుడు తన రాక్షస తండ్రి హిరణ్యకశిపుపై సాధించిన విజయం, భక్తి, మంచి ప్రబలంగా ఈ పండుగను జరుపుకుంటారు. హోలీ పండుగ వసంత ఋతువు రాకను సూచిస్తుంది, శీతాకాలం ముగింపును, కొత్త ఆరంభాలను సూచిస్తుంది.

### పురాతన సంప్రదాయం

హోలీ ఒక పురాతన సంప్రదాయం, దీనిని భారతదేశంలో చాలా వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు పేర్లతో జరుపుకుంటారు. హోలీకి ముందు రాత్రి, ప్రజలు శీతాకాలానికి వీడ్కోలు చెప్పడానికి భోగి మంటలు వెలిగిస్తారు. మరుసటి రోజు రంగులు చల్లుకుంటూ, ఒకరికొకరు ఆనందంగా పండుగను జరుపుకుంటారు. పిల్లలు, యువకులు, పెద్దలు ఇలా చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడుపుతారు.



**రసాయణాల రంగులతో తస్మాత్ జాగ్రత్త**

హోలీ వేడుకల్లో ఎక్కువగా రసాయణాలతో తయారు చేసిన రంగులనే వినియోగిస్తుంటారు. వీటి వల్ల అనేక అనర్థాలు ఉంటాయని వైద్య నిపుణులు అంటున్నారు. రంగులు చల్లుకునే సమయంలో కళ్ళు, ముక్కు జాగ్రత్తగా చూసుకోవాలని, కళ్ళలో, చెవులు, ముక్కులో రసాయణాలతో కూడిన రంగులు చేరితే తర్వాత ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. వీలైనంత వరకు నేచురల్ కలర్లనే వాడాలని వైద్యాదికారులు పేర్కొంటున్నారు.

**స్నానాలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి**

హోలీ వేడుకల అనంతరం ఎక్కువగా గ్రామ, పట్టణ శివార్లలోని చెరువులు, వాగులు, కుంటల వద్ద స్నానాలు చేయడానికి వెళ్తుంటారు. అయితే చెరువులు, కుంటల వద్ద స్నానాలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రచారం చేస్తున్నారు. ఈత రానివారు లోతైన ప్రాంతానికి వెళ్లడం చేయరాదు. స్నానాలు చేసే టప్పుడు పోటీలకు దూరంగా ఉండాలి. ఒకరినొకరు తోసుకోవడం గాని పందాలు కాయడం వంటవి చేయరాదు. చెరువుల వద్ద స్నానాలు చేసే సమయంలో అప్రమత్తంగా లేకపోవడం వలన మృత్యు వాత పడ్డ సందర్భాలు జిల్లాలో గతంలో జరిగాయి.

**హోలీ పండుగను సురక్షితంగా జరుపుకోవాలి**

**- జిల్లా ఎస్పి అశోక్ కుమార్**



హోలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకున్నాం. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కావున జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో హోలీ వేడుకలు జరుపుకోవాలి. యువకులు అత్యుత్సాహం ప్రదర్శించరాదు. ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదు. మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తాం .

# ప్రతి 'భవిత' విద్యార్థికి ప్రొఫైల్ సిద్ధం చేయాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భవిత కేంద్రాలలో ప్రత్యేక విద్య నేర్చుకుంటున్న ప్రతి దివ్యాంగ విద్యార్థికి ప్రొఫైల్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాలోని భవిత కేంద్రాల్లో పనిచేస్తున్న ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్ లతో గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు మంజూరు చేసే యూ డి ఐ డి కార్డుల పట్ల భవిత విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రత్యేక విద్యను అభ్యసించే ఉపాధ్యాయులు అన్ని భవిత సెంటర్లను సందర్శించాలని ఆదేశించారు. దివ్యాంగ విద్యార్థులు తమ పనులు తాము చేసుకునే విధంగా నేర్పించాలని సూచించారు. భవిత కేంద్రాలకు కావలసిన ప్రత్యేక వస్తువులు, ఆట పరికరాలు, సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. అందుకు సంబంధించి కావాల్సిన అవసరాల వివరాలు సమర్పించాలని పేర్కొన్నారు. మేనరిక వివాహాల అనర్థాలు, గర్భిణిగా ఉన్నప్పుడు టీఫా స్కాన్ వల్ల కలిగే ప్రయోజనాలను గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భవిత కోఆర్డినేటర్ ఆంజనేయులు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఐ.ఈ.ఆర్.పిలు, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com


## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

**సూర్య సిరిసిల్ల టౌన్**




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలంటూ గురువారం రోజున జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం ఏఓకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెల్లి కళ్యాణ్,మల్లారపు ప్రశాంత్ లు మాట్లాడుతూ బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు.విద్యా రంగానికి తగిన నిధులు కేటాయించకపోవడం వల్ల విద్యా రంగం నిర్వీర్యం అయిపోతుందని అన్నారు.విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాలుగా స్కాలర్షిప్‌లు రాక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను, మధ్యాహ్న భోజనానికి నిధులు కేటాయించాలని, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, మేస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని, అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు, కేజీబీవీలు సంక్షేమ హాస్టళ్లకు పక్క భవనాలు నిర్మించాలని అన్నారు. లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాల కు పిలుపునిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, గర్ల్స్ కన్వీనర్ సంజన,జిల్లా కమిటీ సభ్యులు సాయి, భరత్, శివ,రాహుల్, శ్రీధర్,సాయికుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

## హై లెవెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని.. నిరసన దీక్షకు తరలిరండి..

**- శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్, అధ్యక్షుడు సిరిసిల్ల ఇంచార్జి గౌటే గణేష్**

**సూర్య గంభీరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మానేరు వాగుపై నిర్మించ తలపెట్టిన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం తొందరగా చేపట్టాలని ఈనెల 15న శనివారం అఖిలపక్షం ఆధ్వర్యంలో ఒకరోజు నిరసన దీక్షకు నాయకులు మండల ప్రజలు తరలిరావాలని గ్రేటర్ హైదరాబాద్ శివసేన పార్టీ అధ్యక్షుడు, సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి డాక్టర్ గౌటే గణేష్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాది క్రితం హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు లో లెవెల్ బ్రిడ్జి కూల్చి వేయడం వలన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. బ్రిడ్జి నిర్మాణం కొరకు పనులు ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో అన్ని మండలాల కంటే గంభీరావుపేట మండలం చాలా వెనుకబడి ఉందని పెండింగ్ పనులు చేయడంలో నాయకులు విఫలమయ్యారని ఆరోపించారు. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని శనివారం అఖిలపక్షం ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమానికి నాయకులు ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని గౌటే గణేష్ కోరారు.

## ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

**సూర్య తంగళ్ళపల్లి**



తెలంగాణ రాష్ట్ర సమితి నాయకురాలు ఎమ్మెల్సీ కవిత 47 జన్మదిన వేడుకలు తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గజభీంకార్ రాజన్న ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.మాజీ ఎంపీపీలు పూసపల్లి సరస్వతి,పడిగల మానస రాజు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సద్ద రోజా సంయుక్తంగా కేకును కట్ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పడగల మానస రాజు మాట్లాడుతూ కవితక్క తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ నలుమూలలచాటారని,ఆమె గొప్ప నాయకురాలు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు వల్ల కొండ వేణుగోపాలరావు,ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్,ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,జాగృతి మండల అధ్యక్షుడు కందుకూరి రామాగౌడ్,మహిమల మోహన్ రెడ్డి,కుర్మ రాజయ్య,బండి జగన్,బండి దేవేందర్ యాదవ్,పడిగల రాజు,నవీన్ రావ్,ఎగుర్ల కనకరాజు,నేరెళ్ల అనిల్,గుండు ప్రేమ్,సిలివేరి చిరంజీవి,వెంగళ రమేష్ మామిడాల విజయ్,పూస పెల్లి రామచంద్రం,కడారి నవీన్ రెడ్డి,ఉమా శంకర్, జక్కని రమేష్ తదితరులు ఉన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీస్ దాడులు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం భూక్య తండా గ్రామం బాపురావు తండాలో సి ఐ శ్రీనివాస్, ఎస్ ఐ ఎల్లయ్య గౌడ్ అధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై ఆరు ఇండ్లలో సోదాలు నిర్వహించాగా 950 లీటర్ల బెల్లం పానకం ను, పట్టిక సారాయినీ ధ్వంసం చేసి బాధితులపై కేసు నమోదు చేసినట్లు సి ఐ శ్రీనివాస్ తెలిపారు. విరి వెంట హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

**సూర్య తంగళ్ళపల్లి**



మండపల్లి గ్రామంలో 5 లక్షల నిధులతో సీసీ రోడ్ నిర్మాణానికి బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద తంగళ్ళపల్లి మండలానికి కోటి 75 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయని,ఈ సందర్భంగా కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు,జనరల్ సెక్రెటరీ ఇటికల రాజు,ఉపాధ్యక్షులు సిలివేరి ప్రశాంత్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి, ఓ బి సి మోర్చా అధ్యక్షులు నాగుల శ్రీనివాస్,బూత్ అధ్యక్షులు గోనపెల్లి శ్రీనివాసు, నేవూరి సురేష్ రెడ్డి గుర్రం రంజిత్, గడ్డమీది రాము, సీనియర్ నాయకులు అమర గుండ రాజు, రామలింగారెడ్డి, దుమాల శ్రీకాంత్, వంతడుపుల సుధాకర్, సందేవేని రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఅర్డీవో...

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో ఎండలు ఎక్కువ ఉన్నందున ఉదయమే వచ్చి పనిని పూర్తి చేయాలని డీఅర్డీవో శేషాద్రి అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులను గురువారం డీఅర్డీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేస్తే సరిగ్గా కూలీ పడుతుందని కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ అర్ మేనేజర్ నాగరాజు, ఏ పి ఓ శ్రీహరి ఉన్నారు.

## తిరుమల నర్సింగ్ హోమ్‌లో ఐ.సి.యు క్రిటికల్ కేర్

- 8 పడకల యూనిట్ ఏర్పాటు
- ప్రారంభించిన ఎర్రవెల్లి అనురాధ చెంద్రశేఖర్ రావు

**సూర్యముస్తాబాద్**




అత్యవసర వైద్యం అందించేందుకు ముస్తాబాద్ పట్టణంలోని తిరుమల నర్సింగ్ హోమ్‌లో ఐసీయూ క్రిటికల్ కేర్ విభాగంను ఏర్పాటు చేసి గురువారం రోజున డాక్టర్ ఎర్రవల్లి చంద్రశేఖర రావు అనురాధ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటుతో ముస్తాబాద్ మండలంలో అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తులకు అత్యవసర చికిత్స అందించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన ఎస్పీగా భాధ్యతలు స్వీకరించిన గీతే మహేష్ బాబాసాహెబ్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు ఎస్పీని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్పీని కలిసిన వారిలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాపల్లి లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్, సిరిసిల్ల మజీద్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎండి సత్తార్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు పెద్దబాలశిక్ష పుస్తకాల పంపిణీ

**సూర్య రాజన్న సిరిసిల్ల**



అర్కమిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పెద్ద బాలశిక్ష పుస్తకాలను పంపిణీ చేశారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన జక్కని గౌతమ్ జన్మదినాన్ని పురస్కరించుకుని పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 22మంది విద్యా ర్థులకు పెద్ద బాలశిక్ష పుస్తకాలను ప్రధానోపాధ్యాయులు గణేష్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పెద్దబాలశిక్ష ఉపయోగాలను విద్యార్థులకు వివరించడంతోపాటు ఆర్గమిత్ర ఫౌండేషన్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వాసాల హరిప్రసాద్,రఫీయుద్దీన్,నందిని,త్రివేణి,చందన,కరుణ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పై (PAI) దినోత్సవం

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో జాతీయ 'పై' దినోత్సవ వేడుకలు గురువారం ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ మార్చి 14ను జాతీయ పై దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అందులో భాగంగా విద్యార్థులకు గణితంపై విద్యార్థులు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఎక్కువగా నిర్వహించడం వలన విద్యార్థులకు ఇంకా నేర్చుకోవాలనే ఆసక్తి పెరుగుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులతో పాఠశాల ఆవరణలో పై(PAI) ఆకృతి చేయించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

శుక్రవారం 14 మార్చి 2025




# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

## - మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ చేసి పుట్టే పసిపాప ఆడపిల్లనా మగ పిల్లవాడా అని చెప్పడం చట్టరీత్యా నేరమని మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం జగిత్యాల ఆర్డిఓ ఏ మధుసూదన్‌తో కలిసి కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్నటువంటి పాత స్కానింగ్ సెంటర్స్ రెన్యువల్ కొరకు దరఖాస్తు చేసుకున్న స్కానింగ్ సెంటర్లను, ఆసుపత్రులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు స్కానింగ్ సెంటర్లలో పేషంట్ల సౌలభ్యం కోసం కనీస వసతులు, వెంటిలేషన్ సౌకర్యం,వెయిటింగ్ హాల్, నిబంధనల ప్రకారం



ఉన్నాయా అని చూశారు.స్కానింగ్ మిషన్స్ డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న విధంగానే ఉన్నాయా అని సరి పోల్చారు. నిబంధనలకు లోబడి అన్ని సక్రమంగా ఉన్నట్లయితే ఆయా కేంద్రాల దరఖాస్తులను అనుమతి కొరకు సిఫారస్ చేస్తామని ఆర్డిఓ మధుసూదన్ తెలిపారు. లింగ నిర్ధారణ చేసేటప్పుడు పేషంట్లకు కనపడే విధంగా ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు - లింగ నిర్ధారణ చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయి అను ఫ్లెక్సీ బోర్డులు, ఫోం బోర్డులు ఏర్పాటు చేయవలెనని డాక్టర్ జైపాల్ రెడ్డి తెలిపారు. ఈ నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేసినచో జరిమానా విధించబడడమే కాకుండా గర్భిణీ మినహా ప్రోత్సహించిన వారిపై కూడా జరిమానా మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుందని, వైద్యుల యొక్క రిజిస్ట్రేషన్ కూడా రద్దుపరిచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, హెల్త్ సూపర్వైజర్ ఇండివర శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బ రాజన్న ఆలయంలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి ఆలయంలో గురువారం నిజామాబాద్ పార్లమెంట్ మాజీ సభ్యులు, నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మధు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆలయ ప్రాంగణంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. బిఆర్ఎస్ పార్టీ



మండల అధ్యక్షుడు తేలు రాజు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను నిజామాబాద్ ఎంపీగా గెలిపించుకునేందుకు కార్యకర్తలు అందరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తేలు రాజు, మాజీ సింగిలవిండో చైర్మన్ సత్యం రావు, మాజీ సర్పంచులు భూక్య సంతోష్ నాయక్, జగిత్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు ఎండబెట్ల ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి, వెంకటేష్, బుచ్చిమాల్లయ్య, తెలంగాణ మరి దళ ఉద్యమకారులు సాంబారు గంగాధర్,వోడ్నాల జగన్, జలందర్, రమేష్, నాయకులు భాస్కర్, సుమన్, మదన్, రవి, వెంకటేష్, నవీన్,వేణు, బింగి రాజేష్, కోర్రి రమేష్, సుద్దల రాజకుమార్, పూదూరి శోభన్, అత్తినేని నరేష్, అలీమ్, సాంబారి గంగాధర్, రాజన్న, శ్రీను, పరమేష్, శంకర్, మల్లయ్య, తిరుపతి,భైరవేణి మహేష్ పాల్గొన్నారు.

# కిడ్నీల ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలి

## - ప్రిన్సిపాల్ ఆచార్య అరిగెల అశోక్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కిడ్నీల ఆరోగ్యంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జగిత్యాల ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య అరిగెల అశోక్ అన్నారు. గురువారం శ్రీ కాసుగంటి నారాయణరావు ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో జంతుశాస్త్ర విభాగము ఎన్సిసి ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ కిడ్నీ దినోత్సవ, జాతీయ నో స్మోకింగ్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య అశోక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మూత్రపిండాల ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని శారీరక వ్యాయామం చేయాలని షుగరు రక్తపోటును నిరంతరం అదుపులో ఉంచుకోవాలని తెలిపారు.



సమతుల్య ఆహారం తీసుకోవడం చక్కటి జీవనశైలితో కిడ్నీల ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని చెప్పారు. అలాగే మార్చి 12న జాతీయ నోస్మోకింగ్ డేను జరుపుకుంటారని, యువత ముఖ్యంగా ధూమపానం చేరాదని, ధూమపానం పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని 2008 అక్టోబర్ 2న కేంద్ర ప్రభుత్వం బహిరంగ ధూమపానని నిషేధించింది అని తెలిపారు. ధూమపానం చేస్తే క్యాన్సరు మూత్రపిండాలు గుండెపోటు అలాగే ఊపిరితిత్తుల క్యాన్సర్ నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు కనుక పొగాకు ఉత్పత్తులు ఏ విధంగా ఏ రూపంలో కూడా ఎవరు సేవించరాదని వాటి పట్ల అప్రమత్తత కలిగి అవగాహన పెంచుకోవాలని. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ శ్రీనివాస్, ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ పి రాజు, డాక్టర్ జివిఆర్ సాయి మధుకర్, అంకం గోవర్ధన్ గ్రంథ పాలకులు కే. సురేందర్, కే శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాలు నివారణకు అదనపు ట్రాన్స్ ఫార్మర్ బిగింపు

**సూర్య కోరుట్ల రూరల్**

సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మాదాపూర్ఎస్ ఎస్ 3/100kva ట్రాన్స్ఫార్మర్‌కు అదనంగా రొక ట్రాన్స్ఫార్మర్ 100kva నుబిగించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో మెట్‌పల్లి డి ఈ గంగారం, రైతులకు విద్యుత్ వినియోగంలో ప్రమాదల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు కెపాసిటర్ల



వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఏ డి ఈ ఆంజనేయరావు, ఏఈ శ్రీనివాస్, విద్యుత్ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక అమ్మవారి వార్షికోత్సవం

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం ఐలాపూర్ గ్రామంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం 21వ వార్షికోత్సవం పురస్కరించుకొని గౌడ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని భక్తులు దర్శించుకుని ముక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజలో పాల్గొని రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు తీసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజక వర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ వారితో పాటు బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శించుకున్నారు.

# వేదింపులు భరించలేక భర్తను చంపిన భార్య

**సూర్య మేడిపల్లి**





కొండాపూర్ గ్రామానికి చెందిన తాలూకా రాజన్న (55) గత కొంత కాలంగా మద్యానికి బానిసై భార్య లక్ష్మితో రోజు గొడవ పడుతూ ఉండేవాడు. ఈ క్రమంలో నెలరోజుల క్రితం భార్య లక్ష్మితో గొడవపడి ఆమెను కొట్టగా ఆమె తలకు, చేతికి తీవ్ర రక్త గాయాలయ్యాయి. ప్రతిరోజూ మద్యం తాగి వేదిస్తున్న క్రమంలో బుధవారం రోజు రాత్రి భర్త తాలూకా రాజన్న నిద్రిస్తున్న సమయంలో భార్య లక్ష్మి గొడ్డలితో నరికి చంపగా, మృతుని చెల్లెలు సంఘా శారద పిర్యాదు మేరకు ఎస్సై శ్యామ్ రాజ్ కేసునమోదు చేసుకోగా కోరుట్ల సీఐ బి.సురేష్ దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి ఇద్దరు కొడుకులు, ఒక కూతురు. పెద్దకొడుకు, కూతురుకు వివాహాలుకాగ, చిన్నకొడుకు ఉపాధి నిమిత్తం గల్ఫ్‌లో ఉంటున్నాడు.

# పల్లె దావాఖాన నిర్మాణానికి స్థల పరిశీలన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం తక్కలపల్లి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా 20 లక్షలతో నిర్మించనున్న పల్లె దవాఖాన నిర్మాణ పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గురువారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా, పల్లె దావఖాన నిర్మాణానికి భూమి దానం చేసిన హనుమాన్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. సంజయ్ కుమార్ వెంట ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముస్కు ఎల్లా రెడ్డి,దశరథ రెడ్డి,బాల ముకుందం,రవీందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, విక్రమ్, రమణ రెడ్డి, కృష్ణ, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జగిత్యాల జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్ మాట్లాడుతూ దీర్ఘకాలంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించక పోవడంతో రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుంటుపడిందని ఆరోపించారు. విద్యారంగ సమ స్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో విద్యారం గానికి 15% నిధులు కేటాయించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఫీసు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాల బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ కేటా యించాలని, టి ఏ ఎఫ్ ఆర్ సి తన ఫీజుల పెంపు ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కుంధారపు రాజు, జోనల్ ఇంచార్జ్ నిఖిల్, జశ్వంత్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని మండలంలో డిపిఓ ఆకస్మిక పర్యటన

**సూర్య మంథని రూరల్**



మంథని మండలంలోని గుంజపడుగు,నాగారం, మల్లెపల్లి,ఏక్లాస్ పూర్, సూరయ్యపల్లి ఆయా గ్రామపంచాయతీలలో ప్రత్యేకంగా జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఆయా పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు జారీ చేసి,గ్రామ పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం సక్రమంగా జరగాలని గ్రామాలలో సేకరించిన తడీ, పొడి చెత్తని శెగ్రిగేషన్ షెడ్డులో వేరు చేసి నాణ్యమైన కంపోస్ట్ ను తయారు చేయాలని, గ్రామాలలో ప్రజలకు మంచి నీటి ఎద్దటి రాకుండా పంచాయతీ కార్యదర్శులు ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమన్మయం చేసుకొని నీటి ఎద్దటి లేకుండా చూడాలని,ఇంటి పన్నులు వసూల్లు తేది:20.03.2025 వరకు 100% పూర్తి చేయవలెనని, తదుపరి ఎల్ ఆర్ ఎస్ ఆర్జీదారులతో వ్యక్తిగతంగా ఇంటికి ఇంటికి వెళ్ళి మరియు చరవాణి ద్వారా సంప్రదించి మార్చి 31 లోపు రుసుము చెల్లించిన చో 25% లబించే రాయితి పై అవగాహణ కల్పించి 31.03.2025 లోపు ఆర్జీ దారుల అందరితో ఎల్ ఆర్ ఎస్ రుసుము చెల్లించేల చూడాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. వీరివెంట డివిజనల్ పంచాయతీ అధికారి మంథని కె.సతీష్ కుమార్,మండల పంచాయతీ అధికారి శ్రీ శేషయ్య సూరి,సంబందిత పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## స్త్రీ నిధి బకాయిలను పూర్తిగా చెల్లించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



స్త్రీ నిధి బకాయిలను పూర్తిగా చెల్లించాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ అన్నారు. గురువారం మెప్మాలోని స్త్రీ నిధి లో అత్యల్ప ప్రగతి కలిగిన రిసోర్స్ పర్సన్ ను సమీక్ష నిర్వహించారు. స్త్రీ నిధి బకాయిలను వెంటనే కట్టించాలని, ఈ ఆర్థిక సంవత్సరం ప్రతి పట్టణ / స్లం సమాఖ్యలు 100% రికవరీ సాధించాలని అదనపు కలెక్టర్ సూచించారు.స్త్రీ నిధి రుణాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ఆర్థికంగా బోలోపేతం కావాలని తెలిపారు.మహిళా సమాఖ్యలలో దీర్ఘకాలంగా బకాయిలు ఉన్న కమ్యూనిటీ ఆర్గనైజర్స్, రిసోర్స్ పర్సన్ లను సమీక్ష చేసి బకాయిలు పూర్తిగా కట్టించాలని అన్నారు. సమీక్షకు హాజరు కాని రిసోర్స్ పర్సెన్స్ పై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.రికవరీలలో అవకతవకలు జరిగితే క్రిమినల్ కేసులు పెట్టాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్క సమాఖ్య, రిసోర్స్ పర్సన్ వారి బకాయిలను పూర్తిగా చెల్లించి స్త్రీ నిధి రుణాలు వినియోగించుకునేలా రుణ ప్రణాళికను తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క రిసోర్స్ పర్సన్ బాకీ పడిన సభ్యురాలని సందర్శించి నోటీసులు ఇచ్చి రోజువారిగా రికవరీ వివరాలను రిపోర్ట్ చేయాలని అన్నారు.మహిళా శక్తిలో భాగంగా లోన్ బీమా ప్రమాద బీమాలలో నమోదైన క్లేయిమ్ లను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. మహిళా శక్తిలో భాగంగా కొత్త యూనిట్ లను నెలకొల్పాలని అన్నారు. సంఘాలలో లేని సభ్యులను సంఘాలలో చేర్చి కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం మహిళా సంఘాలలో చేరే వారి వయసు సడలించిందని ప్రస్తుతం 15 నుంచి 65 సంవత్సరాల వరకు మహిళ సంఘాలు చేరవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్లు, రిసోర్స్ పర్సన్స్ , తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు
### పరీక్ష ప్యాడ్ లు, నోట్ బుక్స్ పంపిణి...

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని రాగినేడు జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో పూర్వ విద్యారి గుమ్మడి కొమురయ్య తన సహచరి గుమ్మడి హారిక జ్ఞాపకార్థం స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుమ్మడి కొమురయ్య మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకొని తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాల కు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి పరీక్షలను విద్యార్థులు స్పోర్టివ్ గా తీసుకోవాలని, విద్యార్థి జీవితంలో ఫెయిల్, పాస్ అనేది సర్వసాధారణమని, విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవడానికి విద్యార్థులు కృషి చేయాలనీ, తల్లిదండ్రులు మార్క్ లు, ర్యాంక్ ల కోసం విద్యార్థులపై ఒత్తిడి పెట్టరాదని తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు చాట్ల ఆగయ్య, ఉపాధ్యాయులు కొమురెల్లి, జగదీశ్వర్ రెడ్డి, రజిత, సౌభాగ్య, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వేల్పూరి పద్మ,పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు నరసింహ చారి, వేల్పూరి ఆంజనేయులు, యాదగిరి సంతోష్, దబ్బేట శరత్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి...
### - ఎస్సై స్వామి

**సూర్య -పెద్దపల్లి రూరల్**




సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బసంత్ నగర్ ఎస్సై స్వామి అన్నారు. మండలం లోని అప్పన్నపేట లో ఎస్సై ఆధ్వర్యం లో డయల్ 100, సైబర్ నేరాలు, గంజాయి వాడకం వల్ల జరిగే నష్టా ల పై గురువారం అవ గాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యస నాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో మాదక ద్రవ్యాల సరఫరాపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉందని, తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం పురుషోత్తం, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## ఆరోపణలు అవాస్తవం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

చొప్పదండి మండలం కొలిమికుంట భూ వ్యవహారంలో కరీంనగర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు లావణ్య చేసిన ఆరోపణలు అవాస్తవమని పెద్దపల్లి మండలం రంగాపూర్ పంచాయితీ కార్యదర్శి గుమ్మడి సదయ్య ఖండించారు. గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. తన భార్య రాజేశ్వరి పేరుపై ఆమె కుటుంబ సభ్యులు కొనుగోలు చేసిన భూమిని మరొకరికి కూడా విక్రయించి పట్టా చేయకుండా అమ్మినవారు నానా ఇబ్బందులు సృష్టించారని తెలిపారు. ఒకే భూమిని ఇద్దరికీ అమ్మి డబ్బులు ఇవ్వడం లేదని అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. నా భార్య కొనుగోలు చేసిన భూమి వివాదం కోర్టు కేసులో ఉందని చెప్పారు. కోర్టులో కేసు నడుస్తుండగా ఉద్యోగినైన నన్ను బ్లాక్ మెయిల్ చేస్తూ కొందరు వ్యక్తులు డబ్బులు డిమాండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తన భార్యకు సంబంధించిన భూ వివాదాన్ని కోర్టులో తేల్చుకుంటుందని, అందులో నాకు ఎలాంటి ప్రమేయం లేదన్నారు. కాంగ్రెస్ మహిళా నాయకురాలు కావాలనే తనపై కక్ష్య పూరితంగా కరీంనగర్ నుండి వచ్చి పెద్దపల్లిలో పిర్యాదు చేయడంలో మతలబు ఏమిటో అర్థం అవుతోందని అన్నారు. భూ ఆక్రమణపై తనకు సంబంధం లేదని చెప్పారు. తనపై అసత్య ఆరోపణలు చేస్తే వారిపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గొల్లపల్లె లో ఘనంగా పోచమ్మ బోనాలు.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి మండలం గొల్లపల్లె గ్రామం లో గురువారం యాదవులు గ్రామ దేవత అయిన పోచమ్మకు కొలుపు కొలిసి అంగరంగ వైభవంగ మహిళలందరూ పోచమ్మ బోనాలు సమర్పించారు. బైండ్లోల్ల నృత్యాలతో, డప్పు చప్పుల్ల మధ్య ఇంటికో బోనం తో బయలు దేరిన గ్రామస్తులు ఊరేగింపు అనంతరం భారీగా పోచమ్మ ఆలయం వద్దకు చేరుకుని పట్నాలు వేసి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గుడి స్థలం ఇచ్చిన దాత సందనవేని తిరుపతి యాదవ్, మరియు గుడి నిర్మాణ దాత గోగు రాజయ్య యాదవ్,ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ బోయిని పోచాలు , కొండ రాజయ్య యాదవ్ మాట్లాడుతూ పూర్వం తాత ముత్తలనుండి వేప వృక్షం క్రింద ప్రతి ఏటా పోచమ్మ బోనాలు సమర్పించాం. గత సంవత్సరం తిరుపతినీ గుడి నిర్మాణ స్థలం కావాలి అడుగగానే మంచి మనస్సు తో ముందుకు వచ్చి స్థలం ఇవ్వటం సంతోషం, అలాగే గోగు రాజయ్య యాదవ్ గుడి నిర్మాణ దాత గా ముందుకు వచ్చి స్వంత ఖర్చు తో నిర్మించారు. ఇరువురు దాతలు కుటుంబ సభ్యులతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం సంబురంగా యాదవులందరం పిల్ల పాపలతో కలిసి ఘనంగా పోచమ్మ బోనాలు సమర్పించినట్లు తెలిపారు .ఈ కార్యక్రమం లో యాదవులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## కరెంట్ షాక్ తో యువ రైతుమృతి

**-పెగడపల్లి లో అలుముకున్న విషాదఛాయలు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్ .**



పంట పొలానికి విద్యుత్ మోటర్ పెడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి చెందిన సంఘటన పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలో చోటుచేసుకుంది. దీంతో పెగడపల్లిలో విషాద శాయలు నెలకున్నాయి.కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై సులువ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన నక్కల రవి(30) అనే రైతు గురువారం తన వంట పొలానికి సాగునీరు పెట్టడానికి వెళ్లి స్టార్టన్ ను ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.అటువైపున గొర్రెల కాపరులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతునికి భార్య అనుషతోపాటు కూతురు హర్షిని, కొడుకు అద్వైత్ ఉన్నట్లు ఎస్సై వివరించారు. ఈ మేరకు మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.మృతుడి కుటుంబాన్ని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తో పాటు పలువురు నాయకులు పరామర్శించారు.

# నన్ను సర్పంచ్ ని చేస్తే రాచపల్లి తలరాత మారుస్తా

## - మూడెత్తుల మల్లేష్ యాదవ్

**సూర్య , ఇల్లందకుంట**

రాజ్యాలు మారిన రాజులు మారిన రాచపల్లి తలరాత మారలేదన్నది నేటి సత్యం... ఇప్పటివరకు ఎందరో ప్రజా ప్రతినిధులు సర్పంచులుగా ఎంపీటీసీలుగా తమ దర్జాను వెలగబోసినా...ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా రాచపల్లి గ్రామం అభివృద్ధికి నోచుకోలేదు. గత పాలకులు కేవలం వారి స్వలాభం కొరకే పనిచేశారు కానీ అభివృద్ధి కొరకు ఏ ఒక్కరూ పాటుపడలేదు. నీకెంత నాకెంత అన్నట్టుగా సాగింది వారి పాలన. గ్రామ ప్రజలారా ఇకనైనా మేలుకోండి... ఉన్న ఊరు కన్న తల్లి లాంటిదని గ్రహించి చుక్క, ముక్కకు ఆశపడకుండా నాలాంటి సమర్థుడిని సర్పంచ్ గా ఎన్నుకుంటే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తా. రాబోయే సర్పంచ్ ఎన్నికలలో నాలాంటి అభ్యర్థిని ఎన్నుకొని అభివృద్ధి దిశగా అడుగులు వేద్దాం. ప్రణవ్ బాబు చొరవతో రాచపల్లి లో ప్రస్తుతం 5 లక్షల ఎస్.డి.ఎఫ్ (స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్)ను సిసి రోడ్డు కొరకే మంజూరు చేయించాను. సెంట్రల్ లైటింగ్ కొరకు లక్ష యాభై వేల రూపాయలు మంజూరు చేయించాను. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ క్రింద 10 లక్షల సిసి రోడ్ ను మంజూరు చేయించాను. ఈ పనులు త్వరలో జరగనున్నాయి. ఇవే కాకుండా బల్లకుంట రోడ్డు, పడమటి పాయ రోడ్డు, రైస్ మిల్లు నుండి ఇల్లందకుంటకు వెళ్లే రోడ్డు నిర్మాణ పనులు కూడా జరిగేలా కృషి చేస్తాను. బీసీ కాలనీలో కొంతమంది మాజీ ప్రజా ప్రతినిధులు కలగజేసుకుని మళ్లీ అతనిని సర్పంచ్ని చేస్తే బీసీ కాలనీలో గల ప్రభుత్వ ఖాళీ స్థలాలను మంజూరు చేయిస్తానని ప్రలోభాలకు గురి చేస్తున్న వారి మాటలు నమ్మకండి. నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలను కాంగ్రెస్ పార్టీ మంజూరు చేసింది. అలాంటి వారికి బీసీ కాలనీ లోపల ఖాళీ స్థలాన్ని పట్టాలుగా ఇప్పించి వారి సొంతింటి కలను సహకారం చేసుకునేలా చేస్తాను. అదే బీసీ కాలనీలో ఉన్న పాత అంగన్వాడి సెంటర్ ను తనను గెలిపిస్తే రాసిస్తానని ఒకరికి మాట ఇచ్చినట్టు తెలిసింది. ప్రభుత్వ భూములను ఇవ్వడానికి అతను ఎవరు? నిజంగా సేవ చేయాలని ఉంటే అతని సొంత భూమిని దానం చేయమని కోరండి? అంతేగాని అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు ప్రభుత్వ భూమిని ఇష్ట రాజ్యాంగ ఇస్తానని చెప్పే వారి మాటలను అసలు నమ్మకండి.



కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇచ్చిన మాటకు కట్టుబడి భూమిలేని నిరుపేదలకు భూమితో పాటు ఇందిరమ్మ ఇండ్లను కూడా మంజూరు చేసింది. అలాంటి వారికి అక్కడ అవకాశం వస్తుంది అంతేగాని ఎవరో చెప్పే మాటలను నమ్మి మోసపోకండి. ఇవే కాకుండా సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు అప్లికేషన్ పెట్టుకునేవారు నన్ను సంప్రదిస్తే వారికి త్వరగా వచ్చేలా చేస్తాను. అభివృద్ధికి నోచుకోని రాచపల్లిని ఇకనైనా అభివృద్ధి పథం వైపు అడుగులు వేసేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని వేడుకుంటున్నాను.

# చాక్లెట్ కిడ్స్ స్కూల్ లో చిన్నారుల అద్భుత ప్రదర్శన

**సూర్య కొత్తపల్లి.**

కొత్తపల్లి లోని చాక్లెట్ కిడ్స్ స్కూల్లో " క్రియేటివ్ ఎక్స్పో " సైన్స్ అండ్ ప్రజెంటేషన్ ఫెస్ట్ ఎంతో వైభవంగా నిర్వహించారు. చిన్నారులు తమ చిన్న చిన్న చేతులతో చేసినటువంటి అద్భుతమైన ప్రాజెక్టులను ప్రదర్శించారు. సందర్శనకు వచ్చినటువంటి తల్లిదండ్రులకు, అతిథులకు సందర్శకులకు అందరికీ తమ ప్రాజెక్ట్స్ ప్రదర్శించి ఎంతో అద్భుతంగా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు ,కౌన్సిలర్ వాసాల రమేష్ పిల్లల ప్రదర్శనలను చూసి చిన్నారుల ప్రతిభను కొనియాడారు. ఇంత చిన్న వయసులోనే పిల్లలు ఎంతో అద్భుతంగా వివరించారని, ఇలాంటి ప్రోత్సాహాన్ని అందిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఎంతో శ్రద్ధతో చిన్నారులను తీర్చిదిద్దుతున్న టువంటి కరస్పాండెంట్ డాక్టర్ వేణు కుమార్ ప్రిన్సిపల్ శ్రీవిద్య సేవలను కొనియాడారు. కొత్తపల్లిలో ఎంతో మంది పిల్లలను మేధావులుగా తీర్చిదిద్దాలని వారు కోరారు. చిన్నారులు ముద్దు ముద్దు మాటలతో ఎంతో చక్కగా వివరించారని, చిన్నారులు ఇంకా ఎంతో



ఎత్తుకు ఎదగాలని ఆశీర్వదించారు. ప్రిన్సిపల్ శ్రీవిద్య మాట్లాడుతూ సైన్స్, ఇంగ్లీష్, సోషల్ ప్రాజెక్ట్ కేవలం హై స్కూల్ పిల్లల వరకు మాత్రమే పరిమితమైనటువంటి నేటి తరుణంలో నర్సరీ, ఎల్కేజీ మొదలుకొని ప్రైమరీ స్కూల్ వరకు పిల్లలందరూ కూడా ఎంత చక్కగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రజ్ఞ పాటవాలను ప్రదర్శించారని తెలిపారు. తమకు సహకారం అందించినటువంటి తల్లిదండ్రులకు మరియు స్కూల్ శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలు ప్రదర్శించినటువంటి స్టీమ్ బోట్,సోలార్ ఎనర్జీ ప్యానెల్, మ్యాచ్ స్టిక్ రాకెట్ న్యూటన్ థర్డ్ లా, వాల్కనో వర్కింగ్ మోడల్, ఇంగ్లీష్ ప్రాజెక్ట్స్, సోలార్ సిస్టం, స్మార్ట్ సిటీ, స్వచ్ భారత్ మరియు ఇతర ప్రాజెక్ట్స్ అందరిని ఆకట్టుకున్నాయి. చాక్లెట్ కిడ్స్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ వేణు కుమార్ మాట్లాడుతూ పిల్లలను కేవలం పుస్తకంలో ఉన్నటువంటి సిలబస్కు మాత్రమే అంకితం చేయకుండా ఎంతో వినూత్నమైనటువంటి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. పిల్లలకి సైన్స్, ఇంగ్లీష్, జనరల్ నాలెడ్జ్, మరియు ఇతర స్కిల్ ఓరియెంటెడ్ ట్రైనింగ్, జనరల్ ఆస్పెక్ట్స్ పైన అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. తమ పాఠశాలలో సిలబస్ తో పాటు కరాటే, డాన్స్, మ్యూజిక్, ఇతర అంశాలు, స్టేట్స్ కాపిటల్, జీకే, స్లోకాలు మరియు ఇతర అంశాలపై కూడా పిల్లలకు పట్టు సాధించే విధంగా శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. భారత రాజ్యాంగ పీఠికను చదివి ప్రపంచ రికార్డు సైతం సాధించినట్లు ఆయన తెలిపారు. చాక్లెట్ కిడ్స్ స్కూల్ చిన్నారులకు తమ అభినంద నలు ఆశీర్వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో విద్యార్థుల తల్లిదండ్రులు నాయకులు చిట్కూరి శ్రీనివాస్, విజయ్, రాజమౌళి, కార్తీక్ రెడ్డి, తిరుపతి, అఖిల్, సత్య పవన్, ఉపాధ్యా యులు పిల్లల ప్రదర్శన సందర్శించి అభినందనలు తెలియజేశారు.

# ఇసుక రీచ్ లను పరిశీలించిన ఆర్డీవో



**సూర్య, వీణవంక**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ఇసుక రీచ్ లలో అక్రమాలు జరగకుండా ఉండేందుకు పటిష్టమైన చర్యలను తీసుకుంటుంది. అందులో భాగంగానే వీణవంక మండలంలోని కొండపాక గ్రామానికి చెందిన ఇసుక రీచ్ లను గురువారం హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు పరిశీలించారు. ఆయన వెంట తహశీల్దార్ శ్రీనివాస్, అసిస్టెంట్ మైనింగ్ అధికారి వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, ఆర్ఐ రవి తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ ను కలిసిన జేఏసీ నాయకులు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య ను గురువారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో జేఏసి నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనను పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో



సన్మానించారు. హుజురాబాద్ అభివృద్ధికి నూతన కమిషనర్ సమ్మయ్య చేస్తున్న సేవలను వారు అభినందించారు. చేస్తున్న విధికి సక్రమమైన న్యాయం చేయడం అందరి వాళ్ళ సాధ్యం కాదని అన్నారు. నిబద్ధతతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ ఆవునూరు సమ్మయ్య, రిటైర్డ్ టీచర్ వేల్పుల రత్నం, మాజీ ఎంపిపి పొడిశెట్టి వెంకటరాజం తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

## - డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు

**సూర్య, జమ్మికుంట రూరల్:**



ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు అన్నారు. జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జగ్గయ్య పల్లి గ్రామంలో గురువారం జరుగుతున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య మహిళ శిబిరానికి వచ్చిన మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళవారం, గురువారం ఆరోగ్య మహిళా శిబిరం నిర్వహిస్తారని, వైద్యురాలు సూచన మేరకు వైద్య పరీక్షలు చేసుకో వాలని, సుమారు 56 రకాల వైద్య పరీక్షలు చేస్తారని, ప్రతి మహిళ కనీసం మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేసుకోవాలని, కుటుంబం గురించి ఆలోచించే మహిళలు ముందుగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకో వాలని సూచించారు. ఒకవేళ అనారోగ్యం బారిన పడితే ప్రైవేట్ ఆసుపత్రు లకు వెళ్లి నష్టపోకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలని సూచించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ముఖ్యంగా వడదెబ్బ మీద, డ్రై డే మీద, టిబి నిక్షయ్ శివిర్ 100 రోజుల ప్రణాళికలో భాగంగా టిబి మీద అవగాహన కల్పించారు. ప్రతి మహిళ ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి డాక్టర్ సంధ్యారాణి, హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి, సూపర్ వైజర్స్ కుసుమ కుమారి, ఆరోగ్యశాఖ సిబ్బంది శ్యామల, రామకృష్ణ, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంఎల్ఏ రవిశంకర్ ది రైతులపై కపట ప్రేమ

## -మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్

**సూర్య, చొప్పదండి**



ఏనాడూ రైతుల గోస పట్టించుకోని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అధికారం పోయాక రైతులు గుర్తు వచ్చారా అని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ విమర్శించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ చొప్పదండి నియోజక వర్గ మాజీ ఎంఎల్ఏ రవి శంకర్ 5 సంవత్సరాలు అధికారం లో వున్నప్పుడు ఏ ఒక్క రోజు అయిన రైతుల గురించి పట్టించుకోలేదని,ఇప్పుడు పదవి పోగానే రైతులు కోసం ధర్నా అంటూ నాటకాలు మొదలు పెట్టారని అన్నారు.బిఆరెస్ అధికారం లో వున్నప్పుడు నారాయణపూర్ జలాశయం నుండి సంవత్సరానికి కేవలం 2 సార్లు మాత్రమే నీరు ఇచ్చారని, అది కూడా మేడిపల్లి సత్యం రైతుల కష్టాలు తెలుసుకొని అప్పుడు ధర్నాలు చేస్తే నీళ్లు విడుదల చేసే వారన్నారు.మేడిపల్లి సత్యం నిరంతరం రైతుల మేలు కొరకే పని చేస్తున్నారని,ఇప్పుడు కాంగ్రెస్ అధికారం లో వున్నప్పటి నుండి నారాయపూర్ జలాశయం నుండి రైతులకు ఎప్పుడు అవసరం వున్నా ఎప్పటికప్పుడు నీళ్లు విడుదల చేసిన ఘనత మా ఎంఎల్ఏ మేడిపల్లి సత్యందే అన్నారు.బిఆరెస్ వలె రైతులను మోసం చేసే ప్రభుత్వం కాదని రైతుల పక్షాన నిలబడే ప్రభుత్వం మా కాంగ్రెస్ ప్రభుత్వం మేడిపల్లి సత్యం అన్నారు.చొప్పదండి నియోజక రైతుల కోసం రాత్రింబవళ్ళు కష్టపడ్డ కష్టపడుతున్న నాయకుడు మేడిపల్లి సత్యం అన్నారు.బిఆరెస్ అధికారం లో వున్నప్పుడు అబద్దాలతో పూట గడుపుకు న్నారు అధికారం కొల్పోయాక కూడా బిఆరెస్ నాయకులు అదే దోరణిలో వున్నారని విమర్శించారు. చొప్పదండి అభివృద్ధి అంటే మేడిపల్లి సత్యం, మేడిపల్లి సత్యం అంటే చొప్పదండి అభివృద్ధి అని గుర్తు పెట్టుకోవాలని సూచించారు.

# హుజురాబాద్ లో పోలీసుల విస్తృత తనిఖీలు

**సూర్య, హుజురాబాద్:**



హుజురాబాద్ పట్టణంలో గురువారం జమ్మికుంట రోడ్ లో హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఇతర వాహనాలను ఆపి ధృవపత్రాలను, భీమా పత్రాలను, లైసెన్సులు తనిఖీలు చేశారు. వాహనాలకు సరైన పత్రాలను కలిగి ఉండని వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా సిఐ తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారులు, ఇతర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా తమ వాహనాల లైసెన్సులు, ఆర్సిలు కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ కూడా చేసుకొని ఉండాలని అన్నారు. దీనికి తోడు ప్రతి వాహనంతో ఆ వాహనానికి సంబంధించిన ధ్రువ పత్రాలు వెంట ఉంచుకోవాలని అన్నారు. అనుకోకుండా జరిగే రోడ్డు ప్రమాదాల సమయంలో వాహనాలకు లైసెన్స్, ఇన్సూరెన్స్ లేకపోవడం వల్ల నష్టపోతారని అన్నారు. ఈ తనిఖీల్లో సిఐ తో పాటు కుమార్, ఓదయ్య పాల్గొన్నారు.

### అంబరాన్నంటిన

# పారమిత పదవతరగతి విద్యార్థుల విగమ వీడ్కోలు సంబరాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థుల విగమ (వీడ్కోలు) అనే పేరుతో సంబరాలు ఆనందంగా అట్టహాసంగా నిర్వహించారు.ఇట్టి వేడుకలను పారమిత విద్యా సంస్థల డైరెక్టర్స్ అనుకర్ రావు, వినోద రావు జ్యోతి ప్రజ్వలన చేసి వీడ్కోలు కార్యక్రమన్ని ప్రారంభించారు. కార్యక్రమాన్ని ముఖ్య అతిదిగా విచేసిన పారమిత విద్యా సంస్థ అధినేత ఇ ప్రసాద్ రావు ప్రసంగిస్తూ పలు సూచనలు చేశారు. భవిష్యత్తులో ఏ





విధంగా సమాజంలో ప్రత్యేక స్థానం ఏర్పరుచుకోవాలో తెలిపారు. సుమారు పదకొండు సంవత్సరాలుగా పారమిత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు ఇక ముందు మెదిలే తీరులో పారమిత పాఠశాల క్రమశిక్షణ ప్రతిబింబించాలని తెలియజేశారు.విద్యార్థులు వారి పాఠశాల విద్యను పారమిత విద్యాసంస్థలో అభ్యసించి ఉన్నత విద్యాభ్యాస నిమిత్తము పాఠశాలను వదిలి వెళ్తున్నందుకు వారి జ్ఞాపకాల మధురానుభవాలను నెమరు వేసుకుంటూ ఒకింత బాధ పడ్డారు, అత్యుత్తమ ప్రతిభ గల ఉపాధ్యాయ బృందం బోధనతో విషయ పరిజ్ఞానం, నైతిక విలువలు అలవర్చుకొని వారిని ఆదర్శంగా తీసుకుంటూ జీవితంలో మరో అడుగు ముందుకు వేసి, రాబోయే బోర్డు పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యాసంస్థకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. వీడ్కోలు కార్యక్రమము ఆద్యంతము ఆనందభరితంగా ఉల్లాసంగా కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన డ్యాన్సులు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల ఛైర్మన్ డా.ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత,రాకేష్, అనుకర్ రావు, టి యస్వి.రమణ, వినోదరావు, వి.యు.యం ప్రసాద్, హనుమంత రావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, శ్రీకర్, శర్మిష్ఠ, ప్రోగ్రాం హెడ్ గోపి కృష్ణ, కోఆర్డినేటర్ శ్రీనాథ్ సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు విద్యార్దులు పాల్గొన్నారు.

## ఉత్సాహాన్ని నింపిన అల్ఫోర్స్ హోళి కేళి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



హోళి రంగుల పండుగా పిలువడం జరుగుతుందని, జీవితాల్లో వెలుగులు నింపే పండగని తద్వారా సమాజంలో ఆనందం, వాత్సల్యం వెల్లివిరిస్తూందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ టైనీటాట్స్ ప్రాంగణంలో వేడుకగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ హోళి కేళీకి ముఖ్య అతిధిగా హాజరై వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో వారి జీవనాన్ని కొనసాగించాలని, ఆర్థికంగా సుభిక్షంగా ఉండాలని తెలుపుతూ ప్రతిఒక్కరు జీవితాన్ని ఇతరులకు ఆదర్శ ప్రాయంగా కొనసాగించాలని వారు కోరారు. రంగుల రంగుల జీవితాలలో ఎల్లప్పుడు సుఖసంతోషాలతో వర్ధిలాలనే ఉద్దేశంతో హోళి పండుగకు ముందు రోజు కామదహన కార్యక్రమాన్ని వీధులలోని ప్రధాన కూడళ్ళలో కామదహన కార్యక్రమాన్ని సామూహికంగా నిర్వహిస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరు పండుగల ప్రాశ్చస్యాన్ని విధిగా గుర్తుంచుకోవాలని, వాటి విశిష్ఠతను ఇతరులకు తెలియజేయాలని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి హోళి హమారా రంగోలి, హోళి హోతే హే హమారే విశ్వమే, చూడమ్మ రంగుల పండుగ హోళి పండుగ, హోళి కావాలి మనకు సిరుల పండుగ నృత్యాలు చాలా ఆకర్షింపచేసాయి.ఈ వేడుకలలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ ఇంగ్లీషు ఒలింపియాడ్‌లో వివేకానంద విద్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక భగత్ నగర్ వివేకానంద విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు సిల్వర్ జోన్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో ఎనిమిది బంగారు, ఐదు రజత పతకాలు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఇ.స్నేహిత్ వర్మ, పి. హాసిని, పి.శాన్వి, ఎస్. శివస్మరణి,అమృత మిస్త్రి,హర్జిత్ కౌర్, జి.అదితి వైశాలి, ఎ.సాహస్ బంగారు పతకాలు, జె.అద్వైత్, జీ.మిలిని వైశాలి, జి.కార్తీక వైశాలి, టి. భవిష్య,నితీష్ కుమార్ మిస్త్రిలు రజత పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ కొమురయ్య సౌగాని అభినందిస్తూ అంతర్జాతీయ స్థాయిలో భవిష్యత్తు అవసరాలు, ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని ఆంగ్లంలో చక్కని భాషా ప్రావీణ్యాన్ని కలిగించడం,అలాగే కమ్యూనికేషన్స్ స్కిల్స్ అభివృద్ధి పరచాలని ఉద్దేశంతో పాఠశాలలో ఒలంపియాడ్ ప్రత్యేక బోధన తరగతులు నిర్వహిస్తూ,విద్యార్థులకు చక్కని శిక్షణ అందిస్తున్నామని అన్నారు. మరిన్ని ప్రతిభా పోటీ పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం అయ్యేలా ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపాల్ మిథున్ జే మిస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ సాగర్, ఏ వోతుంగాని సంపత్,ఆంగ్ల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సామరస్య వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

**- సీఐ వర గంటి రవి**

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట గుల్జార్ మసీదు దగ్గర ఉపవాస దీక్షలో ఉన్న పలువురు ముస్లింలతో సీఐ, సమావేశమయ్యారు.హోలీ, రంజాన్ మాసంలో శుక్రవారం ఒకే రోజు రానున్న సందర్భంలో ప్రజలందరూ సౌభ్రాతృత్వంతో మెలగాలని, సూచించారు హోలీ అన్ని మతాలవారు జరుపుకుంటారు కావున అందరు కూడా వారి వారి అభీష్టం మేరకే హోలీ సంబరాల్లో పాల్గొనాలని, అన్య మతాల వారిపై బలవంతంగా రంగులు చల్లె ప్రయత్నం చేయవద్దని, ఎవరైనా అలా ప్రయత్నిస్తే వారినీ సున్నితంగా అపాలని అన్నారు.ఏవైనా ఘర్షణ వాతావరణం నెలకొంటే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని సూచించారు.హోలీ సందర్భంగా స్థానిక ప్రజలు బిర్యానీ పాయింట్ సెంటర్ వారితో మాట్లాడుతూ రాత్రి 10 గంటల వరకు బిర్యాని పాయింట్ మూసివేయాలని హోలీ రోజున వాహనాలపై ఇద్దరి కంటే ఎక్కువ వెళ్లకూడదని రోడ్లపై ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండాలని, వాహనాలపై వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ఉండాలని కోరారు ఇబ్బంది కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రశాంత వాతావరణంలో వారి వారి ఇంటి వద్ద హోలీ సంబరాలు జరుపుకోవాలని సిఐ సూచించారు.

## చింతకుంట ఉన్నత పాఠశాలలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ

**సూర్య కరీంనగర్ టౌన్**



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకుస్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా చింతకుంట ఉన్నత పాఠశాలలలో సీడ్ బాల్ తయారీ, వర్మి కంపోస్ట్ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈరోజు మధ్యాహ్నం చింతకుంట హైస్కూల్‌లో జరిగిన ఈ కార్ర్యమానికి అధ్యక్షత వహించిన హెడ్ మిస్ట్రెస్ శోభారాణి మాట్లాడుతూ మొక్కల పెంపకం అవశ్యకత వివరించారు. సైన్స్ ఉపాధ్యాయిలు రజిత ,శ్రీహర్ష,నలుమాచు చంద్రశేఖర్ తదితరులు మాట్లాడారు. అనంతరం వర్మికంపోస్ట్ తయారీ విధానం, ఉపయోగం గురించి రిసోర్స్ పర్సన్ కె ఎస్ అనంతాచార్య తెల్పారు. మాడిశెట్టీ గోపాల్ సీడ్స్ బాల్ ఆవశ్యకతను తెలిపి పిల్లలచే వాటిని తయారు చేయించారు. పాఠశాలలోని 8వ, 9వ తరగతుల విద్యార్థులు 120 మంది పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో హోళీ వేడుకలు జరుపుకోవాలి

**- ఎస్ఐ తోట తిరుపతి**

**సూర్య, వీణవంక**



హోళీ పండుగ వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని వీణవంక ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు. ముందుగా మండల ప్రజలకు హోళీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ చిన్న, పెద్ద కులమతాలకు అతీతంగా జరుపుకునే పండుగ హోళీ అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు గమనించి చిన్న పిల్లలు, పెద్దలు కెమికల్స్ కలిపిన కలర్స్ పూసుకోవద్దని, నేచురల్‌తో కూడిన కలర్స్ మాత్రమే హోళీ పండుగ వేడుకలు జరుపుకోవాలని సూచించారు. అలాగే డిజె సౌండ్ సిస్టం, మద్యం నిషేధం ఉన్నందున ప్రతి ఒక్కరు ఎలాంటి గొడవలు జరగకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు. అలాగే పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచనలు చేశారు.

## సాహిత్య రంగానికి కవయిత్రి మొల్లమాంబ సేవలు అమోఘం

**సూర్య, హుజురాబాద్**



తెలుగు సాహిత్య రంగంలో కవయిత్రి మొల్ల మాంబ సేవలు అమోఘమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. గురువారం ఆతుకూరి జయంతిని పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్డులో గల మొల్లమాంబ విగ్రహంనకు పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఘనంగా ఉత్సవం నిర్వహించారు. ఆమె సాహిత్య రంగానికి చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. అణగారిన వర్గాల నుండి గొప్ప వ్యక్తిగా ఎదిగిన మహిళ అని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఉపాధ్యక్షులు నాంపల్లి ప్రభాకర్, గొల్లపల్లి రవీందర్, మోతే జగన్, మందారం నరేష్, మోతే రవి, చెల్పూరి శ్రీనివాస్, రాజు, బిక్షపతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


## NOTICE

Before the Sole Arbitrator appointed under section 84 of the Multistate credit Co-op Society **Act 2002**

**Shri.A.R.RATHI.**

**Disputant:** Godavari Urban Multistate Credit Co-Op Society Ltd, Nanded
M.S.C.S/C.R/818/2013.

**VERSUS**

**Opponents:**

| Sr.No. | Case No | Name of Opponent | Name and Address of opponent to whom summons has been surved | Date | Amount of Claim |
|---|---|---|---|---|---|
| 1. | ARBI/GDK292/2024 | **Chinna Kamuraiah** Mallaiah Madaraveni R/0.21-2-17, Sadhna Nagar, Addaguntapalli, Godavari Khani, Ramagundam, Peddapalli,Tq. Dist.Peddapalli. | **Chinna Kamuraiah** Mallaiah Madaraveni R/o.21-2-17, Sadhna Nagar, Addaguntapalli, Godavari Khani, Ramagundam, Peddapalli, Tq.Dist.Peddapalli. **Posham Chandraiah Chatta** H.No.16-7-055,Kaktiya Nagar, Godavari Khani. Ramagundam, Peddapalli, Tq.Dist.Peddapalli. | 22/03/2025 | Rs.8,81,299/- |

With reference to the above, it is to inform you that Central Government of India under their Notification has empowered State of Maharashtra by Commissioner for Co-operation. Ihave been appointed as Sole Arbitrator for Godavari Urban Multistate Credit Co-operative Society Ltd., Nanded State of Maharashtra under the powers conferred by notification dated 24/02/2003. You are directed to appear on 22/03/2025 in between 12:00pm to 03:00pm and file defence in person or through Advocate before Arbitral Officer Godavari Urban Multistate Credit Co-operative Society Ltd, Nanded, 'Sahakarsurya", 2nd Floor, Opp.MSEB Stores, Purna Road, Taroda Naka, Nanded-431605.

Please note that if you do not appear and fail to file your defence on or before on the above date, the claim will be heard and decided ex-parte in your absence.

**A.R.RATHI.**
Arbitrator

# ఉన్నతమైన లక్ష్యంతో పరీక్షలు రాయాలి

## - వీడ్కోలు పార్టీ సమావేశంలో ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్






**సూర్య -చిగురుమామిడి.**
చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా ఉత్తమమైన లక్ష్యంతో పరీక్షలు బాగా రాయాలని పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అర్జిత్ కౌర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఉడాన్ -విక్టరీ వైబ్స్ శీర్షికగా విద్యార్థులు పాఠశాలకు కృతజ్ఞతా భావంతో విక్టరీ వైబ్స్ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్తూ 9వ తరగతి విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థి జీవితంలో 10వ తరగతి అనునది ఒక ముఖ్యమైన సోపానంగా భావించబడుతుందని 10వ తరగతిలో మంచి మార్కులు సాధిస్తూ అత్యున్నత శిఖరాలను చేరుకోవాలని ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు. పదవ తరగతి విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు అటల్ టింకరింగ్ ల్యాబ్ ఒకేషనల్ కోర్సులు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని మంచి భావిభారత పౌరులుగా రూపొందాలని సూచించారు. ఈ వేడుకల్లో టీచర్లతో స్టాఫ్ తో తమకున్న అనుబంధాన్ని విడిచి బయటకు వెళ్లాల్సి వస్తుందని విద్యార్థులు చాలా ఉద్వేగ భరితంగా మాట్లాడుతూ ఆ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 9వ తరగతి, పదవ తరగతి విద్యార్థులు చేసిన ఆట, పాట, మాట సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం



**సూర్య, హుజురాబాద్:**
టియుడబ్ల్యూజే (ఐజేయు) హుజురాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాయిత రాములు, కామిని రవీందర్ లను గురువారం హుజురాబాద్ లోని ఎంపిడివో కార్యాలయంలో ప్రజా సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. జర్నలిస్టులు సమాజానికి, ప్రభుత్వానికి వారధిగా పని చేస్తారని, సమాజంలో నాలుగో స్తంభంగా ఉండే జర్నలిస్టులు గొప్పవారని, వారి సేవలు సమాజానికి అవసరమని అన్నారు. అనంతరం అధ్యక్షులు కాయిత రాములు మాట్లాడుతూ నివేశన స్థలాల సాధన కోసం జరిగే పోరాటంలో అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఆవునూరి సమ్మయ్య, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు ఖాలీద్ హుస్సేన్, ఉప్పు శ్రీనివాస్ పటేల్, సుమన్, చందుపట్ల జనార్ధన్, పల్కల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, మర్త రవీందర్, కొలిపాక సమ్మయ్య, శివ దయాల్ సింగ్, పాక సతీష్, సొల్లు బాబు, వేల్పుల ప్రభాకర్, సందెల వెంకన్న, తులసి లక్ష్మణమూర్తి, ఇల్లందుల సమ్మయ్య, చిలకమారి శ్రీనివాస్, సంఘం సత్యనారాయణ, ఇప్పలపల్లి చంద్రశేఖర్, కెఆర్ బిక్షపతి, నరేష్, సబ్బని రాజేందర్, కాజీపేట శ్రీనివాస్, రావుల రాజేష్, దాట్ల ప్రభాకర్, రొంటాల సమ్మయ్య, ఎర్ర రాజ్ కుమార్, గంగిశెట్టి జగదీశ్వర్, ములుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డప్పు కళాకారులకు గజ్జెల పంపిణీ

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి శ్రీ సచ్చిదానంద ఆశ్రమం రామాలయం కొత్తపల్లి లో శ్రీ బండ కిషన్ రెడ్డి 12 మంది డప్పు కళాకారులకు కాలి గజ్జలు బహుకరణ చేశారు. ఈ కార్యక్రమంలో బండ గోపాల్ రెడ్డి బుస రామకృష్ణ, గౌడ్, నరహరి నారాయణరెడ్డి, భోగ సుదర్శన్ చిట్కురి శ్రీనివాస్ , కవంపల్లి విక్రం, లక్ష్మారెడ్డి, తదితర పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.
విద్యార్థులు ఒత్తిళ్లకు లోను కావద్దు.

# తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ మున్సిపాలిటీలోని 5, 19వ వార్డులలో తడి చెత్త, పొడి చెత్త విభజనపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ ప్రజలకు చెత్త సేకరణ, విభజన అవసరం అందరికి తెలిసి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ అపరాధ ముత్యం రాజు కమిషనర్ సమ్మయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# నేపాల్ అంతర్జాతీయ 8 వ చలన చిత్రోత్సవానికి జ్యూరీ సభ్యుడుగా డా. పొన్నం రవిచంద్ర

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నేపాల్ లో ఈ నెల 19 వ తేది నుడి 25 వ తేది వరకు జరగనున్న IFFS డాన్ క్విక్సోట్ అంతర్జాతీయ 8 వ చలన చిత్రోత్సవానికి జ్యూరీ సభ్యుడుగా ఫిల్మ్ పెడరేషన్ ఆఫ్ ఇండియా సౌత్ రిజీయన్ ప్రదానకార్యదర్శి, కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ అద్యక్షులు డా. పొన్నం రవిచంద్ర (Ponnam Ravichandra, India), నియమితులయ్యారు. వారం రోజులపాటు నేపాల్ దేశంలోని ఖాట్మండు లో జరగనున్న ఈ చిత్రోత్సవానికి రవిచంద్ర తో పాటు నేపాల్ కు చెందిన Mrs. రక్షయ సింగ్ రాణా (Rakshya Singh Rana, Nepal), స్పైన్ దేశానికి చెందిన జోవాన్ మార్క్ మొంటియల్ దీయాజ్ (Joan Marc Montiel Díaz, Spain)లను నియమించినట్లు ఫెస్టివల్ చైర్ పర్సన్ కె.పి. పాఠక్ తెలిపారు. ఈ అద్భుతమైన జ్యూరీ సభ్యులు IFFS డాన్ క్విక్సోట్ ఫీచర్ ఫిల్మ్ అవార్డు కోసం ప్రపంచ వ్యాప్తంగా ఉత్తమ చిత్రాలను ఎంపిక చేయడంలో సహాయపడు తుంది. వారి ప్రపంచ అనుభవం మరియు సినిమా పట్ల వారి ప్రేమ అత్యంత అత్యుత్తమ సినిమాలు మాత్రమే గుర్తించబడతాయని ఆశిస్తున్నట్లు కె.పి. పాఠక్ అభిప్రాయపడుతూ సందేశాన్ని పంపారు. వీరితో పాటు ప్రపంచ పనోరమా, నేపాలీ చలన చిత్రోత్సవానికి జ్యూరీ సభ్యులుగా డా. రీటా దుత్త, జమాల్ షా, ప్రో. లీ జిఅయిన్, సూరక్షయ పంటా, లఘు, డాక్యుమెంటరీ జాతీయ మరియు అంతర్జాతీయ చిత్రాలకు జ్యూరీ సభ్యులుగా దీపేంద్ర గౌచన్, కరీం అజ్మీ, ఖండేకర్ సుమోన నియమితులయ్యారు.

## సంతోషంగా ప్రజలు హెూలీ పండుగను జరుపుకోవాలి

**సూర్య కొత్తపల్లి**

ప్రజలు సంతోషంగా కుల మతాలకు అతీతంగా హెూలీ పండుగను జరుపుకోవాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అనుమల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. హెూలీ పండుగ అనేది స్నేహ సౌభ్రాతత్వాన్ని కొనసాగిస్తుంది అని హెూలీ పండుగ గొప్ప పండుగ అని తెలిపారు. దీనిని ప్రతి ఒక్కరు స్వేచ్ఛాయుత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని పేర్కొన్నారు.

# హజ్రత్ షేర్ అలిబాబా దర్గా అభివృద్ధికి కృషి చేయండి

## -నూతన అధ్యక్షుడు వాజిద్ అలీకి ప్రొసీడింగ్ అందించిన గులాం అహ్మద్ హుస్సేన్

**సూర్య కరీంనగర్ టౌన్**



హజరత్ షేర్ అలీ బాబా దర్గా అభివృద్ధికి, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అండదండలతో అహర్నిశలు కృషి చేయాలని, అవినీతి అక్రమాలకు తావు లేకుండా దర్గా అభివృద్ధే, ధ్యేయంగా కమిటీ సభ్యులు పనిచేయాలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సూచించారు. గురువారం నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయంలో నూతన దర్గా కమిటీ అధ్యక్షుడు వాజిద్ అలీకి, గులాం అహ్మద్ హుస్సేన్ తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ద్వారా వచ్చిన అధికారిక ప్రొసీడింగ్స్ (ఎఫ్ఎన్04/కెఎంఎన్ఆర్/ఎంసీ/2020/జెడ్-ఐవి) అందజేశారు. ఈకమిటీ యొక్క కాలపరిమితి 3సంవత్సరాలు ఉంటుంద న్నారు. గతంలో ఉన్నటువంటి కమిటీ అధ్యక్షుడు చేసినటువంటి తప్పులను నూతన కమిటీ పాలకవర్గం సరిదిద్దాలన్నారు. స్థానిక మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీల కృషితో, వక్ఫ్ బోర్డు చైర్మన్, సీఈవోల సహకా రంతో నూతన కమిటీ పాలకవర్గం ఏర్పడి, ప్రొసీడింగ్ వచ్చింద న్నారు. అక్రాంతమైన దర్గా భూమిని ప్రభుత్వ సహకారంతో, ఎమ్మెల్యే కృషితో న్యాయపరంగా భూమిని దర్గా పరమయ్యేట్లు సాధించాలన్నారు. దర్గా కమిటీ నూతన అధ్యక్షుడు వాజిద్ అలీ మాట్లాడుతూ దర్గా అభివృద్ధికి, మౌళిక వసతుల కల్పన కోసం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో కృషి చేస్తామన్నారు. తమ కమిటీ నియామకానికి కృషిచేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణకు, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీకి, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబుకు, పొన్నం ప్రభాకర్ కు, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనికి, ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ కు, వక్ఫ్ బోర్డు సీఈఓకు, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ కు, సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి, జాయింట్ సెక్రటరీ హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీకు, జిల్లా కాంగ్రెస్ సమస్త మైనార్టీ సెల్ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఇర్ఫాన్ మొయినుద్దీన్, ఆయుబ్ ఖాన్, సయ్యద్ జకీయుద్దీన్ నదీమ్, యూసుఫ్ మీర్జా, సలీం, అలీ షేక్, ఎం.ఏ ఫహీం, ముసా షేక్, మౌలాన అలీముద్దీన్ నిజామీ, ఎంఏ సలాం, లయిఖ్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# వేధింపులకు గురి చేస్తున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్టిఫికెట్ విషయంలో రెవెన్యూ సిబ్బంది వేధింపులకు గురిచేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, యువజన సంఘం కార్యదర్శి గూడూరి సురేష్, రాష్ట్ర కార్యదర్శి పోలె శ్రీనివాస్ తో కలిసి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం అదనపు కలెక్టర్ తో మాట్లాడుతూ ఇటీవల గురుకుల అడ్మిషన్ నోటిఫికేషన్, కేంద్రీయ విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. దానికి సంబంధించిన ఇన్కమ్, క్యాస్ట్, రెసిడెన్స్, ఓ బి సి సర్టిఫికెట్లు అప్లికేషన్ చేయవలసి ఉంటుంది.. కానీ ఈ సర్టిఫికెట్లు ఆన్లైన్ చేసుకొని సంబంధిత రెవెన్యూ ఆఫీసులకు వెళితే అది లేదు ఇది లేదు అనడమే కాకుండా మీరు ఎక్కడ ఉంటున్నారో అక్కడనే చేయించుకోవాలని, ఆన్లైన్ ద్వారా చేసిన సర్టిఫికెట్లు ఎక్కడనో పడవేసి తిరిగి మరలా తీసుకువచ్చిన కూడా ఇబ్బందికి గురి చేస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని వారిపై చర్య తీసుకుని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, నిరుద్యోగ జాబ్ అప్లికేషన్ దృష్టిలో పెట్టుకొని వాటిని సకాలంలో ఆన్లైన్ ద్వారా ప్రింట్ వచ్చేలా చూడాలని సమన్వయంగా విజ్ఞప్తి చేశారు.

# ఠాణాల ఎస్సైలతో సమావేశమైన సీపీ

## - ప్రజలకు మంచి సంకల్పం, నిబద్ధతతో పోలీసు సేవలు అందించాలి
## - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**2సూర్య-గోదావరిఖని:**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లలో పనిచేస్తున్న ఎస్ఐలతో గురువారం సాయంత్రం ఇక్కడి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రత్యేకంగా సమావేశమై విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్బంగా సీపీ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారి వ్యక్తిగత జీవితానికి, సిబ్బంది కుటుంబాలకు సంబంధించిన అంశాల్లో విలువ ఇవ్వాలని సూచించారు. అవసరమైతే సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని కుటుంబ పెద్దలాగా వ్యవహరించి వాటిని పరిష్కరించాలని చెప్పారు. క్రమశిక్షణ, నిబద్ధత విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు పూర్తిస్థాయిలో పోలీసు సేవలు అందించాలని, అప్పుడే మంచి గుర్తింపు వస్తుందని చెప్పారు. పోలీసు అధికారి ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్పందించి ఘటన స్థలానికి చేరుకోవాలని, అప్పుడే ఆ ఘటనకు సంబంధిం చిన పూర్తి సమాచారం తెలుస్తుందని తెలిపారు. మంచి పని ఒకసారి చేస్తే సరిపోతుంది అనే ఆలోచనను పక్కన పెట్టి నిత్యం మంచి పనులు చేస్తూ ముందుకు వెళ్లాలని అప్పుడే భవిష్యత్తు తరాలకు మనం మార్గదర్శకంగా నిలుస్తామని చెప్పుకొచ్చారు. ఏదైనా మంచి పని చేసినప్పుడు రివార్డుతో అభినందించడం జరుగుతుందని, మొదట స్వీయ రక్షణ పాటించాలని, ఏమైనా సంఘటనలు జరిగినప్పుడు ఒంటరిగా వెళ్లకూడదని చెప్పారు. క్లిష్టమైన సమస్య ఎదురైనప్పుడు పరిస్థితులకు అనుగుణంగా వెంటనే నిర్ణయాలు తీసుకోవాలని, నిర్ణయాలు తీసుకోకుండా సమయం వృధా చేయడం పెద్ద తప్పు అని హెచ్చరించారు. మంచి సంకల్పం, నిబద్ధతతో ప్రజలకు పోలీసు సేవలు అందించినప్పుడు దానంతట అదే గౌరవం లభిస్తుందనే వాస్తవ విషయాన్ని మరిచిపోవద్దని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎస్ఐలకు సూచించారు.



# ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

**సూర్య బీర్పూర్**
జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు బీర్పూర్ మండలంలో ఘనంగా నిర్వహించారు. కవిత జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బీర్పూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆలయ అర్చకుల చేత అర్చన ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని శ్రీ బీర్పూర్ లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా కవితకు



ఉంటాయని అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆనందోత్సాహాలతో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి స్వీట్లు పండ్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నేరెళ్ల సుమన్, కోలుముల రమణ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో బీర్పూర్ మండలం ఎంతో అభివృద్ధి చెందిందని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయా పునరుద్ధరణకు గతంలో ఎంపీ నిధుల ద్వారా ఆలయాభివృద్ధికి నిధుల విడుదలకు కృషి చేశారని మండలంలో వివిధ అభివృద్ధి పనులు కవిత హయాంలోనే జరిగాయని కవిత ద్వారా భవిష్యత్తులో మండలం మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మెరుగు రాజేశం, రామచంద్రం, సుదర్శన్, శేఖర్ మండలంలోని వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూలీలు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, రాయికల్**



జాబ్ కార్డులు కలిగిన కూలీలందరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్ అన్నారు.రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పర్యవేక్షించారు.ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీల హాజరు నమోదు వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు.వేసవి కాలం దృష్ట్యా పని ప్రదేశంలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.కూలీలు చేసిన పనులకు సంబంధించిన కొలతలను పరిశీలించారు.ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం తొందరగా పనులకు రావాలని కూలీలకు సూచించారు.జగిత్యాల జిల్లా మార్చి 31 వరకు 4 లక్షల పని దినాలు చేయాలని టార్గెట్ ఉందని,జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులకు రావాలన్నారు.ఫారం ఫండ్,నీటి నిల్వ కందకాలు,పర్క్యులేషన్ ట్యాంక్ హరితహారంలో నాటిన మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.నర్సరీని సందర్శించి మొక్కల పెంపకంలో వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో సుష్మా,ఏపీవో దివ్య, పంచాయతీ కార్యదర్శి స్వర్ణ, టెక్నికల్ అసిస్టెంట్ వీణారాణి,ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్,కారోబార్ ప్రశాంత్,గ్రామస్తులు,కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

**సూర్య, రాయికల్**



రాయికల్ మండల,పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో తెంగాణా జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సి కల్వకుంట్ల కవిత జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక హనుమన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,గాంధీ చౌక్ వద్ద కేక్ కట్ చేసి స్వీట్ పంచిపెట్టారు.స్థానిక ప్రభుత్వ హైస్కూల్ యందు పదవ తరగతి విద్యార్థిని,విద్యారులకు పరీక్షలకు సిద్ధమౌతున్న సందర్భంలో ఎగ్జామ్స్ ప్యాడ్స్ పంపిణీ చేసి,రానున్న వార్షిక పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల, పట్టణ శాఖ అధ్యక్షులు బర్కం మల్లేష్,ఎలిగేటి అనిల్ కుమార్, మండల, పట్టణ కో- ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు ఎలుగందుల ఉదయశ్రీ,మారం పెల్లి రాణి, మండల ప్రధాన కార్యదర్శులు కొండపల్కుల రత్నాకర్ రావు,మహేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు మారంపెల్లి సాయి కుమార్,కన్నక మహేందర్,మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ కొల్లూరి వేణు,మాజీ ఎంపీటీసీ రాజేందర్ గౌడ్, నాయకులు ఆంత్రం శ్రీనివాస్,ఇంతియాజ్, శ్రీరాముల సత్యనారాయణ,ప్రతాప్ రెడ్డి,సంతోష్ రావు,వెంకటేష్ నాయక్,సుతారి తిరుపతి,బాబా,కిట్టు,అలుపట్ల లక్ష్మణ్, భూక్య లక్ష్మీ,జలపతిరెడ్డి, నరేష్, శంకర్ నాయక్, మూజహిత్, బాపన్న, రాంచంద్రం, గణేష్, లక్ష్మణ్ ,వినోద్, మహేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కుమ్మరి మొల్ల మాంబా జయంతి వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్**
కోరుట్ల ఆదర్శనగర్‌లోని శాలివాహన యువజన సంఘం ఆధ్వర్యంలో తొలి తెలుగు కవయిత్రి కుమ్మరి మొల్ల మాంబా జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ శాలివాహన సంఘ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

## కమాన్పూర్ మండల కేంద్రంలో కవయిత్రి మొల్ల జయంతి కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండల కేంద్రంలో కవయిత్రి మొల్ల 585 జయంతి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. చిత్ర పటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షుడు చిలువేరి రాజకుమార్, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు బోనాల వెంకటస్వామి, టిఆర్ఎస్ నాయకులు నీలం, బీసీ సంఘం మండల ఉపాధ్యక్షుడు తోట రాజ్ కుమార్, శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం నాయకులు చెప్పాల సమ్మయ్య, చిగురు రవి, ఇరుగురాల కుమార్, కాసూరి నాగరాజ్, చిప్ప రాజ్ కుమార్, రాజ మహేందర్, సాన సురేష్, అభ్యంగుల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిలో ముందస్తు హెూలీ వేడుకలు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ముందస్తు హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ,హెూలీ పండుగ భారతదేశంలో ఎంతో ప్రత్యేకమైనదని,ఇది రంగుల పండుగగా ప్రసిద్ధి చెందిందని,సాధారణంగా ఫాల్గుణ పౌర్ణమి రోజున జరుపుకుంటారని, హెూలిక దహనంతో చెడ్డదానిపై మంచిదానిది గెలిచినట్లు సూచిస్తుందని,ప్రజలు రంగులు చల్లుకుంటూ, పరస్పరం ఆనందాన్ని పంచుకుంటారని,హెూలీ అందరినీ సమానంగా చేసి,విభేదాలను మరిచిపెట్టి కొత్త నడవడికకు నాంది పలుకు తుందని,హెూలీ అంటే సందడి, స్నేహం, ప్రేమ, మరియు బంధాలను మరింత బలపరిచే పండుగ అని అన్నారు. పిల్లలు ఒకరికొకరు రంగులు పూసుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ నిఖిల్ కుమార్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో ముందస్తు హెూలీ సంబరాలు

**సూర్య మల్యాల**



మల్యాల మండల లోని ముత్యం పేట అంగన్వాడి సెంటర్‌లో అలాగే ప్రాథమిక పాఠశాలలోని గురువారం విద్యార్థులు ఒక్కరికి ఒకరు రంగులు చల్లుకొని ముంద స్తు హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు రాజు కిషోర్, అంగన్వాడి టీచర్ శోభారాణి, జల తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరి మృతికి కారణమైన వ్యక్తి అరెస్ట్

**సూర్య పెగడపల్లి**
కారుతో ఢీ కొట్టి ఇద్దరి మృతికి కారణమైన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు మల్యాల సిఐ నీలం రవి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని బతికేపల్లి గ్రామానికి చెందిన పంగ రాజయ్య, గత కొద్ది సంవత్సరాల నుండి గ్రామం తిమ్మాపూర్ మండలం ధర్మపురి ప్రస్తుతం నివసిస్తుండగా, గత నాలుగు రోజుల క్రితం తన కుటుంబంతో కలిసి సోమవారం రోజున బతిక పల్లి తమ బంధువుల ఇంటిలో బారసాల వివాహ వేడుకలో పాల్గొని, రాత్రి తిమ్మాపూర్ వెళ్లే క్రమంలో పంగ రాజయ్య తన కారును అతివేగంగా అజాగ్రత్తగా నడిపి బతికపల్లి మసీదు వద్ద నడుచుకుంటూ వెళుతున్న ముగ్గురు వ్యక్తులకు ఢీ కొట్టాడు. ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సయ్యద్ సర్వర్ పాషా, సయ్యద్ జాకీర్ పాషా, రెండు రోజుల వ్యవధిలోనే ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందగా, మరొకరైన లెక్కల విజయ జగిత్యాల హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంది. నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపి ఇద్దరి మృతికి కారణమైన పంగ రాజయ్యను, గురువారం అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు సి.ఐ తెలిపారు. పెగడపల్లి ఎస్సై సి.హెచ్ రవికిరణ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు అసోసియేషన్ భవనాన్ని వాణిజ్య అవసరాలకు వాడొద్దు

**- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్ జైపాల్ - సంఘాలకు అతీతంగా ప్రెస్ క్లబ్ ఒకటిగా ఉండాలి**
**- రాష్ట్ర కమిటీ సభ్యులు డి. సంజీవ రాజు, ఎన్నం కిషన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**

ప్రభుత్వ స్థలంలో, ప్రభుత్వ నిధులతో జగిత్యాల పట్టణ జర్నలిస్టుల సౌకర్యార్థం తహసీల్ చౌరస్తాలో గల ఆర్డీవో కార్యాలయ ఆవరణలో నిర్మించిన జర్నలిస్టు అసోసియేషన్ల భవనాన్ని వాణిజ్య అవసరాలకు వాడొద్దని టిడబ్ల్యూజేఎఫ్ (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్) జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎన్. జైపాల్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ద్యావర సంజీవ రాజు, టిడబ్ల్యూ జేఎఫ్ అనుబంధ జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి ల సమక్షంలో జిల్లా అధ్యక్షులు జైపాల్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జైపాల్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణ జర్నలిస్ట్ సమావేశాల నిమిత్తం జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ సహకారంతో నిర్మించిన జర్నలిస్టు సంఘాల భవనాన్ని కొందరు వాణిజ్య అవసరాలకు వాడుకొనే దృక్పధంతో భవనాన్ని దుర్వినియోగం చేసే పనిలో ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. గతంలో కూడా ఇదే జర్నలిస్ట్ ల భవనం విషయంలో ఒకరిద్దరు నాయకులు ఆధిపత్య భావంతో వ్యవహరించగా



తాము అప్పటి జిల్లా కలెక్టర్ షేఖ్ యాస్మిన్ భాషా దృష్టికి తీసుకొని వెళ్లగా ప్రభుత్వ స్థలంలో, ఎమ్మెల్యే సమకూర్చిన నిధులతో నిర్మించిన జర్నలిస్ట్ అసోసియేషన్‌ల భవనాన్ని అన్ని సంఘాల పాత్రికేయులు వారివారి సమావేశాలు, కార్యక్రమాలకు సమిష్టిగా వినియోగించుకోవాలని సూచించినట్లు ఆయన గుర్తు చేశారు. యూనియన్, అసోసియేషన్‌లకు అతీతంగా కేవలం పాత్రికేయులు వారి సంఘాల కార్యక్రమాలకు, సమావేశాలకు మాత్రమే వినియోగించుకొనేలా ఉమ్మడి కమిటీని ఏర్పాటు చేసుకోవడానికి జిల్లా ఫెడరేషన్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. లేని పక్షంలో ఫెడరేషన్ ఈ అంశాన్ని ప్రభుత్వ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వస్తామని జైపాల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా నాయకులు కట్కూరి మల్లేష్, మేన్నేని రవీందర్ రావు, ఆముద లింగారెడ్డి, మేన్నేని శ్రీనివాస రావు, అనంతుల కాంతారావు, మాకు రాజలింగం, రేణికుంట శ్రీనివాస్, రాగం రమేష్, అనంతుల కాంతారావు, మాణిక్యం గంగాధర్, వీర్ల కిషన్ రావు, జవ్వాజి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కలిసి పనిచేయడానికి చేయాలి.

**- టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు సంజీవరాజు**

జగిత్యాల పట్టణంలో యూనియన్లతో సంబంధం లేకుండా జర్నలిస్ట్ మిత్రులందరు ఒక్కతాటి పైకి వచ్చి ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసి కలిసి పనిచేయడానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా కమిటీకి తగు సూచనలు ఇచ్చామని ఫెడరేషన్ రాష్ట్ర కమిటి మెంబర్ ద్యావర సంజీవ రాజు తెలిపారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో జర్నలిస్ట్‌ల సంక్షేమం, హక్కుల సాధనకోసం అహర్నిశలు పనిచేస్తూ ఎన్నో ఉద్యమాలు జరిపిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కు అంతిమంగా సాధారణ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. జగిత్యాల పట్టణంలో యూనియన్లకు అతీతంగా పాత్రికేయ మిత్రులందరు కలిసికట్టుగా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకోవాలని సంజీవ రాజు సూచించారు.

# తల్లిదండ్రులను పోషించని కొడుకులపై ఆర్డీవోకు ఫిర్యాదు

**సూర్య జగిత్యాల అర్బన్**

పోషించక,వేధింపులకు గురిచేస్తున్న ఇద్దరు కొడుకులపై మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన నిమ్మ నర్సయ్య (75,) నిమ్మ భూమక్క (73) అనే వృద్ధ తల్లిదండ్రులు గురువారం జగిత్యాల డివిజన్ ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను కలిసి తన గోడు వెళ్ళబోసుకున్నాడు. ఈ సందర్భంగా ఆ తల్లిదండ్రుల వెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ వెళ్ళగా ఆయన సాయం తో ఆర్డీవోకు తమ గోడు వినిపిస్తూ విలపించారు. తమకు ఇద్దరు కొడుకులని పెద్ద కొడుకు మాడ రాజరెడ్డి, చిన్న కొడుకు నిమ్మ వెంకటేష్ లకు చెరి 2 ఎకరాల 12 గుంటల భూములు పంచి ఇచ్చానని,అంతే కాక చెరి ఒక ఇల్లు కట్టించానని, తల్లిదండ్రులమయిన మాకు మాత్రం వారి నివాసాల్లో చోటివ్వలేదని,చిన్న కొడుకు ఇంటి



ముందున్న చిన్న గదిలో ఉంటున్న తమకు ఇద్దరు కొడుకులు తిండి పెట్టడం లేదని, చక్కెర, బీపీ వ్యాధులతో బాధలు పడుతున్నామన్నారు. మా పేరిట ఉంచుకున్న 26 గుంటల భూమిని మేము సాగు చేసుకోనీయకుండా ఇద్దరు కొడుకులు అడ్డుకోవడమే కాకుండా మాకు గ్రామ పెద్ద మనుషుల ముందు ఇద్దరు కొడుకులు కలిసి ఏడాదికి రూ.50 వేలు పోషణ,వైద్య ఖర్చుల కింద ఇస్తామని ఒప్పందం కాగా డబ్బులు ఇవ్వాలని అడిగితే తీవ్రంగా మా భార్యాభర్తలను కొడుతున్నారని,మా పేరిట ఉన్న భూమిని సైతం సాగు చేసుకొనకుండ ఇద్దరు కొడుకులు అడ్డుపడుతున్న పరిస్థితి లో అనారోగ్యంతో బాధలు పడుతున్న తాము పోషణ, వైద్య ఖర్చుల కోసం పలు ఇబ్బందులు పడుతున్నామని, మా ఇద్దరు కొడుకుల నుంచి చెరి రూ.25 వేలు ఇప్పించాలని,మా పేరిట ఉన్న 26 గుంటల భూమిని మేమే సాగు చేసుకునేలా మా ఇద్దరు కొడుకులపై చట్టపర చర్యలు తీసుకోవాలని వేడుకొన్నారు.ఆర్డీవో వెంటనే స్పందించి కనికరం లేని ఆ ఇద్దరు కొడుకులపై వయో వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం సెక్షన్ 2(బి),సెక్షన్ 4(1),సెక్షన్ 24 ప్రకారం కేసు నమోదుకు,వారికి నోటీసులు జారీకి ఆదేశించారు.వయో వృద్ధులైన తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదేనని, విస్మరిస్తే జైలు శిక్ష,జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఆ తల్లిదండ్రుల వెంట వెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు, జిల్లా కాన్సిలియేషన్ అధికారి హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఆ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణంలో గల అంగడి బజార్ ప్రధాన కూడలిలో జాగృతి నాయకులు కొండ యుగంధర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు



ఘనంగా నిర్వహించారు. జన్మదిన సందర్భంగా 1000 మంది కార్మికులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జాగృతి నాయకులు కొండ యుగంధర్ మాట్లాడుతూ మాజీ పార్లమెంట్ సభ్యురాలిగా, ఎమ్మెల్సీగా,జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలిగా సమాజానికి ఎనలేని సేవ చేస్తున్న కల్వకుంట్ల కవిత పేద ప్రజలకు ఏ కష్టం వచ్చిన ముందుండి తనవంతు సహాయ సహకారాలు అందించారని తను సమాజ సేవ మరియు అభివృద్ధి పనులతో కలకాలం నిలిచిపోయే విధంగా చరిత్రలో, ప్రజల హృదయాల్లో నిలిచిపోయారన్నారు.కల్వకుంట్ల కవిత జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు మహ్మద్ జావీద్, నీలగిరి రాజెంధర్ రావు,పోతారం రమేష్,డాకురి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజన్ హై స్కూల్ రేకుర్తిలో హెూలీ సంబరాలు

**సూర్య కొత్తపల్లి**




కొత్తపల్లి మండలంలోని రేకుర్తి లో గల విజన్ హై స్కూల్‌లో హెూలీ పండుగ సందర్భంగా ముందస్తుగా హెూలీ వేడుకలు ఘనంగా జరిపారు. విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల రంగులు తీసుకుని వచ్చి హెూలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలు చేసిన వేడుకలు అందర్నీ అలరించాయి. హెూలీ పండుగ పురస్కరించుకొని స్కూల్ కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు వివిధ రకాల కలర్స్ వలే కలర్ ఫుల్‌గా ఉండాలని ఆకాంక్షిస్తూ అందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం సిరిపురం ప్రసాద్, మల్లయ్య, వెంకట్, ప్రిన్సిపల్ రాజిరెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలుకి సన్మానం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం ఆలూరు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేసి,బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని కవితకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా కమిటి, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఆమే పిల్లలతో మెదిలిన తీరు,బోధనలో చేసిన కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మెక్కోండ రాంరెడ్డి, చిలుక సంజీవ్,పూజిత,స్వరూప,ప్రధాన ఉపాధ్యాయులు అక్కనపల్లి సతీష్, ఉపాధ్యాయులు సాయికృష్ణ, రమేష్ రెడ్డి,శృతి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు ఢీకొని వృద్ధుడు మృతి

**సూర్య కోరుట్ల టౌన్/కథలాపూర్**



కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామంలో రోడ్డుపై వెళుతున్న వృద్ధుడిని కోరుట్ల పట్టణానికి చెందిన ఎస్ఎఫ్ఎస్ స్కూల్ కు చెందిన బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వృద్ధుడు ఎర్రన్న (70) చేయి నుజ్జు నుజ్జయి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడు ఎర్రన్న ను చికిత్స నిమిత్తం కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. స్కూల్ బస్సును రివర్స్ చేస్తున్న క్రమంలో బస్సు వృద్ధుడిని ఢీకొట్టినట్లుగా ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ప్రమాదానికి డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని తెలుస్తుంది.సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## అన్న తమ్ముడు మృత్యువాత

**సూర్య పెగడపల్లి**





అజాగ్రత్తగా అతివేగంతో కారు ఢీ కొట్టిన ఘటనలో నిన్న అన్న నేడు తమ్ముడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బతికేపల్లి గ్రామంలో సోమవారం పంగ రాజయ్య అనే వ్యక్తి అతి వేగంతో కారు నడిపి ముగ్గురిని ఢీ కొట్టిన ఘటనలో తీవ్ర గాయాలపాలైన వారిని ఆస్పత్రిలో చేర్చగా లెక్కల విజయకు కాలు విరిగగా, సయ్యద్ సర్వర్ కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారు జామున మృతి చెందగా సయ్యద్ జకీర్ అదే రోజు అర్ధ రాత్రి మరణించాడు. సొంత అన్నదమ్ములైన సర్వర్ పాషా,జకీర్ ఒకరి తర్వాత ఒకరు మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరుగా ఇమ్మడి శ్రీనివాస్

**సూర్య ధర్మపురి**



జగిత్యాల జిల్లా ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో నూతన అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరుగా న్యాయవాది ఇమ్మడి శ్రీనివాస్‌ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిఓ 209 ద్వారా ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా నూతన ఏజిపి నియామకం పట్ల బార్ అసోసియషన్ అధ్యక్షులు రౌతు రాజేష్, ఉపాధ్యక్షులు రామడుగు రాజేష్, కోశాధికారి జాజాల రమేశ్, స్పోర్ట్స్ సెక్రటరీ బత్తిని ఇంద్రకరణ్, సీనియర్ న్యాయవాదులు గడ్డం సత్యనారాయణరెడ్డి, అలుక వినోద్, గడ్డం లింగారెడ్డి, న్యాయవాదులు సుంకే రాజు, కలమడుగు కీర్తిలు హర్షం వ్యక్తం చేశారు.

## భూలక్ష్మి-మహాలక్ష్మి తిరుగువారం వన భోజనాలు

**7సూర్య, వీణవంక**



వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో గ్రామ దేవతల ప్రతిష్టపన ఉత్సవాలు ఈ నెల 3 నుంచి 6 వరకు ఘనంగా నిర్వహించిన విషయం తెలిసిందే. అనంతరం గురువారం బేతిగల్ గ్రామంలోని ప్రజలందరూ, అన్ని కుల స్తులు వనభోజనాలకు తరలి వెళ్లారు. సాయంత్రం వరకు అక్కడే ఉండి వంట వండుకొని, తిని ఇండ్లలోకి వెళ్లారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామంలో అందరూ చల్లగా ఉండాలని, పాడి పంటలు పండాలని, సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలు ఉండాలని కోరుకున్నారు.

# విద్యార్థుల తల్లిదండ్రులకు పాజిటివ్ పేరెంటింగ్ సెమినార్

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ ఆధ్వర్యంలో స్థానిక సిరి ఫంక్షన్ హాల్ లో పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు పాజిటివ్ పేరెంటింగ్ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ – రజనీ దేవి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రముఖ సైకాలజిస్ట్, ఆసియన్ బుక్ అవార్డు గ్రహీత, జీనియస్ బుక్ రికార్డ్ గ్రహీత తిరునగిరి శ్రీహరి గారు పోషకులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలతో ఎలా ప్రవర్తించాలి, వారి అభిరుచులను, వారికి ఏ విషయం పట్ల ఆసక్తి ఉంది అనే అంశాలను గ్రహించి వారు ఆయా రంగాలలో ప్రావీణ్యం సాధించేలా ప్రోత్సహించే బాధ్యత ప్రతీ తల్లి తండ్రి పైన ఉందన్నారు. పిల్లలతో తరుచూ ప్రేమతో సంభాషిస్తూ వారికి మనో ధైర్యాన్ని అందిస్తూ నీకు ఏ కష్టమొచ్చినా మేమున్నాము అనే భరోసా కల్పిస్తూ ప్రోత్సాహం అందిస్తే వారు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను చేరుకొనే అవకాశం ఉందన్నారు. పిల్లలు ఏదైనా విషయంలో అశ్రద్ధ చూపినా, అనాసక్తి, ఇబ్బంది చూపినా వారితో ప్రేమగా మాట్లాడి వారి సమస్యను అర్థం చేసుకొని దానికి పరిష్కార మార్గాన్ని వారికి చూపినట్లయితే వారు మానసికంగా దృఢంగా తయారై గొప్పవారుగా మారే అవకాశం ఉందన్నారు. తన ఉపన్యాసంలో పోషకులను భాగస్వాములను చేస్తూ వారితోనే పలు పిల్లల ప్రవర్తనకి సంబంధించిన పలు ప్రశ్నలకు సమాధానం చెప్పించడం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పోషకులు ఉత్సాహంగా పాల్గొని ఇంతటి గొప్ప కార్యక్రమం నిర్వహించిన గాయత్రి విద్యాసంస్థల యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం పాఠశాల ఆవరణ లో విద్యార్థినీ విద్యార్థులకు ప్రముఖ మోటివేటర్స్ ఎం. మహిపాల్, వి. లక్ష్మణ్, బి. నరహరి గార్లు తల్లి, తండ్రి మరియు గురువుల యొక్క గొప్పదనాన్ని వివరిస్తూ గొప్ప సందేశం ఇచ్చి విద్యార్థులలో మార్పు కలిగేలా ప్రసంగించారు. వారికి ఒక అద్భుతమైన కథ చెప్పి పిల్లలకు తమ జీవితంలో తల్లిదండ్రులు, గురువుల యొక్క స్థానాన్ని, వారి విలువను గుర్తించేలా చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, లింగేశ్వర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల పొలం బాట అన్నదాతకు బాసట

సూర్య జూలపల్లి

విద్యుత్ అధికారుల పొలం బాట అన్నదాతకు బాసట అని ఏడిఇ టి. విజయ్ గోపాల్ సింగ్ అన్నారు. మండలంలోని అబ్బాపూర్ రైతుల ఇబ్బందులను తీర్చేందుకు మండల విద్యుత్ అధికారులు 63 కె.వి నూతన అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయగా గురువారం విద్యుత్ అధికారుల పొలం బాటలో భాగంగా రైతుల సమక్షంలో ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించారు. మండలంలో అత్యధిక శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. నీటి లభ్యతతోపాటు బోరుబావులతో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. అత్యధిక విద్యుత్తు వ్యవసాయ కనెక్షన్లు ఇక్కడే ఉన్నాయి. ప్రభుత్వం, ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ మండలి సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ అధికారులు పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రైతుల వ్యవసాయ క్షేత్రాల్లోకే డిస్కం అధికారులు, సిబ్బంది నేరుగా వెళ్లి వారి సమస్యలు వాటి పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తున్నారు.

**- క్షేత్రస్థాయిలో..**

అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి రైతులను కలుస్తుండటంతో పలు సమస్యలు వారి దృష్టికి తీసుకొస్తున్నారు. ముఖ్యంగా వంగిన, స్తంభాలు దూరంగా ఉండి తీగలు వేలాడటం, ఏళ్ల నాటి స్తంభాలు, నియంత్రికల మరమ్మతులు, స్తంభాలకు రక్షణగా స్టే వైర్లు వంటి పనులు చేపడుతున్నారు. ప్రమాదాల నివారణకు ప్రత్యేకంగా అవగాహన సదస్సులు నిర్వహించి వారిలో చైతన్యం తీసుకొస్తున్నారు. మండలంలో మొత్తం 4199 వ్యవసాయ మోటార్ల కనెక్షన్లు ఉన్నాయి. విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు, తదితర సమస్యలు తలెత్తకుండా ఇప్పటికే ఉపకేంద్రాల్లో 1- 2 ఎంవీఆర్ (మెగా వాల్ ఆంపియర్ రియాక్టర్ పవర్), ఎక్కువ దూరం తీగలున్న, అధికంగా వినియోగమయ్యే 11 కేవీ విద్యుత్తు తీగల మధ్య 600 కేవీఆర్ (కిలో వాల్ట్ ఆంపియర్ రియాక్టర్ పవర్) కెపాసిటర్ బ్యాంకులు అమర్చారు. విద్యుత్తు వినియోగం, వ్యవసాయ మోటార్ల నాణ్యతను పెంపొందించేందుకు కెపాసిటర్లు అమర్చుకునేలా ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తక్కువ ధరతో లభించే కెపాసిటర్ల ఏర్పాటుతో రైతులకు కలిగే ప్రయోజనాలను వారికి వివరిస్తూ చైతన్యం తీసుకొస్తున్నారు. పలువురు అన్నదాతలు ముందుకొస్తూ వాటిని ఏర్పాటు చేసుకుంటున్నారు. నెలలో వారం రోజుల పాటు వ్యవసాయ క్షేత్రాలను సందర్శిస్తుండటంతో వారికి సమస్యలు తెలియజే అవకాశం కర్షకులకు రావడంతోపాటు అధికారులు,సిబ్బందికి వాటి పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేకంగా అవగాహన పెరుగుతోంది.

**- నిరంతరాయంగా చేపట్టనున్నాం..**

మండలంలో పొలంబాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నాం. ఇప్పటికే పలు సమస్యలను పరిష్కరించాం. క్షేత్రస్థాయి సందర్శనతో అవగాహన కలగడంతోపాటు అన్నదాతల ఏళ్ల నాటి ఇక్కట్లు తీరుస్తున్నాం. కెపాసిటర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ప్రత్యేకంగా కోరుతున్నాం. రైతులు ఎవ్వరూ సొంతంగా కానీ,ప్రైవేటు వ్యక్తులను ఫ్యూజ్ మార్చడానికి తీసుకెళ్ళొద్దని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని,ఏ పనైనా సిబ్బందికి ఫోన్ చేసి చెప్పాలని తొందర పడొద్దని వినియోగదారులు గాని, విద్యుత్ సిబ్బంది గాని ఎవ్వరూ ప్రమాదాల బారిన పడొద్దు,అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. రైతులు మోటార్ల దగ్గర ఇనుప బాక్సులు వాడొద్దు పీవీసీబాక్సులు వాడాలి.స్టార్టర్ దగ్గర సర్వీస్ వైర్ లను కొత్తవి వాడాలని, వైర్లు కట్ అయితే ఇన్సులేషన్ టేప్ వేసి జాగ్రత్తలూ తీసుకోవాలినిరంతరాయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నాం.

**- ఏ డి ఇ టి. విజయ్ గోపాల్ సింగ్**

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

సూర్య ధర్మారం



ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ గురువారం నాడు తెలిపారు.వీరు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మంచి ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని వీరు రాష్ట్ర స్థాయిలో పోటీలు ఈనెల 14 నుంచి 16 వరకు వనపర్తి జిల్లాలో జరిగే అండర్ -14 బాలికల ఫుట్బాల్ పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరపున పాల్గొంటారు.విద్యార్థుల ఎంపిక పట్ల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు బైకనీ కొమురయ్య, మేకల సంజీవరావు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## విద్యార్థినికి ల్యాప్ టాప్ అందజేసిన కలెక్టర్

సూర్య పెద్దపల్లి ప్రతినిధి




రామగుండం తబిత ఆశ్రమానికి చెందిన పేద విద్యార్థిని ఎస్. శ్రీజ కరీంనగర్‌లోని జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్సి రెండవ సంవత్సరం చదువుతుంది. పేద విద్యార్థిని అయినా శ్రీజ లాప్ టాప్ అవసరం ఉందని ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోగా స్పందించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష సుమారు 40 వేల రూపాయల విలువ గల ల్యాప్టాప్‌ను గురువారం విద్యార్థినికి అందజేశారు. 8వ తరగతిలోనే తల్లిని కోల్పోయిన శ్రీజ తబితా ఆశ్రమంలో ఉంటూ పదవ తరగతిలో 10 జీపీఏ ఇంటర్లో 983/1000 మార్కులతో ఉత్తీర్ణత సాధించి జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్సి రెండవ సంవత్సరం చదువుతుంది. ఇంజనీరింగ్ లో అద్భుత ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## ఉచిత డ్రైవింగ్ శిక్షణ కోసం దరఖాస్తుల ఆహ్వానం

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హకీంపేట నుండి ఉచిత డ్రైవింగ్ కోర్సుల్లో శిక్షణ కొరకు మార్చి 31 లోపు ఆసక్తి గల బిసి యువతీ యువకులు దరఖాస్తులను సమర్పించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి గురువారం తెలిపారు.తెలంగాణ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ద్వారా నిరుద్యోగ బిసి యువతీ యువకులకు హెవీ మోటార్ వాహనం, తేలికపాటి మోటార్ వాహనం డ్రైవింగ్ శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు.38 రోజులపాటు శిక్షణ ఉంటుందని, శిక్షణ పూర్తయిన అభ్యర్థులకు పర్మినెంట్ లైసెన్స్ ఉచితంగా అందిస్తామని, అభ్యర్థులకు ఉచిత భోజనం వసతి సౌకర్యం ఉంటుందని అన్నారు. హెవీ మోటార్ వెహికల్ కొరకు 20 నుంచి 45 సంవత్సరాల వరకు, తేలికపాటి మోటార్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ కొరకు 18 నుంచి 40 సంవత్సరాల వరకు ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు తమ ఆధార్ కార్డు కుల ధ్రువీకరణ పత్రం ఆదా ధ్రువీకరణ పత్రం పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు లెర్నింగ్ లైసెన్స్ తో మార్చి 15 నుంచి 31 సాయంత్రం ఐదు గంటల వరకు జిల్లా బిసి అభివృద్ధి కార్యాలయంలో పని వేళల సమయంలో దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు.

## ఎలిగేడు మండలంలో పంచాయతీ అధికారి పర్యటన

సూర్య ఎలిగేడు



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాలు ప్రకారము ఈ నెల 10 నుండి 14 వరకు జరుగుతున్న పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్ 5 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున పంచాయతీ అధికారి వేణుగోపాల్ ఎం పీ డి వో భాస్కర్ రావు, ఎం పీ వో ఆరీఫ్ మండలం అధికారులతో కలిసి ఎలిగేడు మండలం పరిధిలోని సుల్తానాపూర్, ఎలిగేడు, ముప్పిరితోట, లోకపేట గ్రామాల్లో పర్యటించి జరుగు తున్న పారిశుద్ధ్య, మంచి నీటి నిర్వహణ కు, సిగ్రిగేషన్ షెడ్ వాడకం, పైప్ లైన్లు లీకేజీ పనులు, సంబంధించిన జరుగుతున్న పనులను పరిశీలించారు. వేసవి కాలంలో మంచి నీటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి అని పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి పాఠశాలలో ఓపెన్ హౌస్ డే

సూర్య సెంటినరీ కాలనీ



రామగిరి మండలం సెంటనరీ కాలనీలోని ప్రగతి పాఠశాలలో ఓపెన్ హౌస్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అబాకస్ వరల్డ్ బెస్ట్ టీచర్, గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత ఏ. గంగాధర్ హాజరై ఓపెన్ హౌస్ డే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని తమ పిల్లల యొక్క విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి, ఇన్చార్జి రాము, టీచర్స్ ఇందిరా,అనిస,కోమలత, జ్యోతి, స్వాతి,బిందు, సౌజన్య, సౌమ్య మరియు విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీసీపీ పి.కరుణాకర్

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ను పెద్దపల్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. కరుణాకర్ గురువారం తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. స్టేషన్‌లో పెండింగ్ లో ఉన్న కేసుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సిబ్బందికి తెలిపారు. బాధితుల ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సేవలు అందించాలని సూచించారు. సిబ్బందితో మాట్లాడి వారి విధుల పట్ల పలు సూచనలు చేశారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలని ఆదేశించారు. ఎసిపి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్ఐ లక్ష్మణరావు సిబ్బంది ఉన్నారు.

# మట్టి రవాణా వివాదంపై మంత్రి ఆగ్రహం

**03సూర్య పాలకుర్తి.**

మండలంలోని కన్నాల దర్గా గుట్టలో జరుగుతున్న మట్టి రవాణా వివాదంపై జిల్లా మంత్రి ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. కన్నాలకు చెందిన ఇద్దరు వ్యక్తులకు గ్రావెల్ తవ్వకాలకు అధికారికంగా అనుమతులు వచ్చాయి. ముందుగా ఒక వ్యక్తికి అనుమతి రాగా అతను గత రెండు నెలల నుండి గ్రావెల్ తవ్వకాలు చేస్తున్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తికి అనుమతి రావటంతో ఇద్దరు వ్యక్తులు మట్టి రవాణా చేస్తున్నారు. అయితే రెండు నెలల నుంచి సదిచప్పుడు లేని ఒక వర్గానికి చెందిన మతం వారు అభ్యంతరాలు లేవనెత్తారు. మట్టి తవ్వకాలు జరుగుతున్న దర్గా గుట్టలో తమ ప్రార్థన మందిరం ఉందని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అధికారికంగా వచ్చిన అనుమతులు పై వివాదం తలెత్తడంతో అధికారులు నిలిపివేశారు. ఈ వ్యవహారం కాస్త స్తుతిమించడంతో గ్రామంలో చర్చనీ అంశంగా మారింది. గ్రామానికి చెందిన సదరు వర్గం వారు రెండు వర్గాలుగా విడిపోయి తమ ఉనికి కొరకు ఆరాటపడుతుండడంతో వివాదా



స్పదమైంది. తమ ప్రార్థన మందిరం ఉందంటూ అభ్యంతరం వ్యక్తం చేస్తున్న సదర్ వర్గం వారు మండల తాసిల్దార్ ను కూడా కలిసి తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు అటు మైనింగ్ అధికారులను కూడా కలవడంతో అధికారులు మట్టి రవాణా అనుమతులను తాత్కాలికంగా నిలిపివేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి తమకు వారసత్వంగా హక్కులు ఉన్నాయని ముజావర్లు అనే ఒక వర్గం వారు తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు. ముందుగా కేవలం కొంతమంది మాత్రమే తామే వారసులమని ముందుకు రాగా తాజాగా ఆ సంఖ్య పెరుగుతూ పోతుంది. అటు రెవెన్యూ అధికారులు ఇటు మైనింగ్ అధికారులు సమస్యను సున్నితంగా పరిష్కరించుకోవాలని మట్టి రవాణా చేస్తున్న వారికి సూచించారు. ఈ వ్యవహారంలో రెండు వర్గాలుగా విడిపోయిన వారు తమదే పైచేయి ఉండాలని ఆలోచనతో ఒకరిపై ఒకరు తెరచాటుగా విమర్శలు చేస్తుండడంతో సమస్య కాస్త మంత్రి గారి దృష్టిలోకి వెళ్ళింది. దీంతో సదరు అమాత్యులు రెండు రోజుల క్రితం తనను కలిసిన మట్టి రవాణా చేస్తున్న వారిపై ఒక ఇంత ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. అధికారికంగా అనుమతులు ఉన్నప్పటికీ ఒకరిపై ఒకరు పై చేయి సాధించే ప్రయత్నంలో వివాదాస్పదం చేయడంపై ఆయన అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది. అంతేకాకుండా ఆయన జీడి నగర్ కు చెందిన ఒక మాజీ ప్రజాప్రతినిధిని సమస్య పరిష్కారానికి ఆదేశించినట్టు సమాచారం. రెండు వర్గాలుగా విడిపోయిన వారే కాకుండా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న వారు ఇతరులు ఆయనను కలవాల్సిందిగా పేర్కొన్నట్టు గ్రామంలో ప్రచారం జరుగుతుంది. ఏదేమైనా గాని అధికారికంగా అనుమతులు తీసుకున్న వ్యక్తులు ఈ సమస్యతో తలలు పట్టుకుంటుండగా తమ ఉనికి కొరకు పోరాడే వారు సమస్యకు ఆజ్యం పోస్తుండడంతో వివాదం చర్చనీయాంశంగా మారింది.

## 19లోపు రాజకీయ పార్టీలతో ఓటర్ జాబితా సవరణ సమావేశం నిర్వహించాలి

### - రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మార్చి 19 లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్ డేట్ కావాలని నూతనంగా



18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ, పోటీ చేసిన అభ్యర్థుల వివరాల సమర్పణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మార్చి 19 లోపు సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలని సీఈఓ ఆదేశించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించే సమయంలో మినట్స్ పకడ్బందీగా నమోదు చేసుకోవాలని, సమావేశానికి హాజరైన ప్రతినిధుల సంతకాలను ప్రత్యేకమైన రిజిస్టర్‌లో తీసుకోవాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం మినిట్స్ ఇతర వివరాలను మార్చి 27 లోపు ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని ఆయన ఆదేశించారు.జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో, అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెవెన్యూ డివిజన్ అధికారులు, ఏ.ఆర్.ఓ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్ వివరాల తొలగింపు వివిధ అంశాలకు వాడే ఫారం లను పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, సూపరింటెండెంట్ విజయ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# క్రీడామైదానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి

**సూర్య సెంటినరీ కాలనీ**

క్రీడామైదానాన్ని సద్వినియోగం చేసుకోవాలని టి. కిషన్ కుమార్ రెడ్డి అన్నారు. జెఎన్టియు హైదరాబాద్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ టి. కిషన్ కుమార్ రెడ్డి గురువారం మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో పర్యటించారు. ఇటీవలనే విసిగా పదవిబాధ్యతలు స్వీకరించిన కిషన్ కుమార్ రెడ్డి సతీమణి సుజనతో కలిసి మొట్టమొదటిసారి మంథని కళాశాలను సందర్శించారు. ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ విసి దంపతులకు సాదరస్వాగతం పలికారు. కళాశాల ప్రాంగణంలోని సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడామైదానంలో ఇటీవల నిర్మించిన బాస్కెట్‌బాల్ కోర్టును ప్రారంభించారు. క్రీడామైదానాన్ని తిలకించి కళాశాల క్రీడాకారులతో మాట్లాడారు. క్రీడామైదానాన్ని సద్వినియోగం చేసుకోవాలని



సూచించారు. అకడమిక్ బ్లాక్-1లో మహిళలకై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విశ్రాంతి గదిని విసి సతీమణితో కలిసి ప్రారంభించారు. ప్రిన్సిపాల్ కళాశాలకు సంబంధించిన అనుమతులు, ఫ్యాకల్టీ, ఔట్సోర్సింగ్, విద్యార్థుల సంఖ్య, ల్యాబ్లు, ప్లేస్మెంట్ వివరాలు విసికి తెలిపారు. అనంతరం సింగరేణికి చెందిన రెస్క్యూ జీఎం కె.శ్రీనివాస్ రెడ్డి, ఏరియా వర్క్ షాప్ ఏజీఎం ఎర్రన్న, ఎక్స్ ప్లోరేషన్ డిజిఎం సుభాష్ సమావేశం నిర్వహించి పలు విషయాలపై చర్చించారు. పారిశ్రామిక ప్రాంతంలో ఇంజనీరింగ్ కళాశాల ఉన్నందున ఉద్యోగులు బిటెక్, ఎంటెక్ కోర్సులు చేసుకునే విధంగా కోర్సులను ప్రారంభించాలని కోరారు. సెమినార్ హాల్లో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఔట్సోర్సింగ్ సిబ్బంది, విద్యార్థులతో సమావేశం నిర్వహించి పలు విషయాలను తెలిపారు. అలాగే వీరి వద్ద నుంచి ఫీడ్బ్యాక్ తీసుకున్నారు. కాంట్రాక్టు అధ్యాపకుల వేతనాలతో పాటు సమస్యలు తీరుస్తానన్నారు. విద్యార్థులకు ప్లేస్మెంట్స్ వచ్చేలా పలు చర్యలు తీసుకుంటానన్నారు. కళాశాల ఆవరణలో విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. విసి దంపతులను కళాశాల యాజమాన్యం గజమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాల్లో ఇంచార్జి లైబ్రేరియన్ రమణ, జూనియర్ అసిస్టెంట్లు, కాంట్రాక్టు అధ్యాపకులు, ఔట్సోర్సింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి రామగుండం పోలీస్ బాస్ తనిఖీలు

**సూర్య-గోదావరిఖని**



రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం అర్ధరాత్రి దాటాక పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పట్టణ శివారు ప్రాంతాల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు స్థానికంగా ఉన్న సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్.ఎఫ్.సి.ఎల్ కర్మాగారాల్లో పనిచేస్తూ స్థానికంగా నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఆ కార్మికులు నివసిస్తున్న ప్రాంతాలను సీపీ స్వయంగా పర్యవేక్షించి, తనిఖీలు చేపట్టారు. అదే విధంగా ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాలను కూడా తెలుసుకునేందుకు రామగుండం పోలీస్ బాస్ తానే స్వయంగా రంగంలోకి దిగారు. పట్టణంలోని సంజయ్ గాంధీ నగర్ రైల్వే ట్రాక్, 7ఎల్ఈపి, ఫైవింక్లయిన్ ఏరియా, సీ.ఎస్.పీ ఏరియాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేపట్టడం కనిపించింది. బొగ్గును అక్రమ రవాణా, గంజాయి సేవించడం, సింగరేణి స్క్రాప్ దొంగతనాలు, ఇతర అసాంఘిక కార్యక్రమాలు ఏమైనా జరుగుతున్నాయా అనే విషయాలపై సీపీ ఆరా తీశారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, సిఐలు ఏ.ఇంద్రసేనారెడ్డి, రవీందర్, లింగమూర్తి, గోదావరిఖని సబ్ డివిజన్ కు చెందిన పలువురు ఎస్ఐలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

**సూర్య సెంటినరీ కాలనీ**



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు, భారత జాగృతి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన సందర్భంగా సెంటినరీ కాలనీలో ఆర్జీ -3 ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగళి సంపత్ రెడ్డి, సెంట్రల్ సెక్రటరీలు ఈసంపల్లి రమేష్, బి శ్రీకాంత్ రావు, పిట్ సెక్రటరీ దాసరి మల్లేష్, నాయకులు అల్లం తిరుపతి, సైన్ల సత్యనారాయణ, బుద్ధి ఉదయ్, హరి ప్రసాద్, సందీప్, శివశంకర్, పొన్నం సదయ్య, కొప్పుల సురేష్, క్రాంతి, వెంకటేష్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన సెక్టార్-3 విద్యార్థులు

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల సెక్టార్-3,యందు 2024 -25 విద్యా-సంవత్సరంలో యూనిఫైడ్ కౌన్సిల్ వారిచే గత జనవరి నెల 30వ తేదీన నిర్వహించిన ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్‌కు సింగరేణి వ్యాప్తంగా ఉన్న సింగరేణి పాఠశాలల నుండి 533 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఆ పరీక్షకు సంబంధించి ఫలితాలు ఈ నెల 10వ తేదీన విడుదల చేశారు. అందులో 8 ఇంక్లైన్ కాలనీ,గోదావరిఖని సెక్టర్ 3, సింగరేణి పాఠశాల నుండి 83 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో 8 మంది గోల్డ్ మెడల్స్ సాధించారు.ఈ ఒలంపియాడ్ కార్యక్రమాన్ని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల సెక్టార్ -3, గణిత ఉపాధ్యాయులు పి రమేష్ మరియు డి నాంచారయ్య పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య మరియు పాఠశాల కరెస్పాండెంట్/డి.వై. జి.ఎమ్ అనిల్ కుమార్, పరీక్షలు సమర్థవంతగా నిర్వహించి, మంచి ఫలితాలు సాధించినందుకు గాను పాఠశాల ఒలంపియాడ్ ఇన్చార్జి ఉపాధ్యాయులను మరియు గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను అభినందించారు. అలాగే సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఇది నిరంతరం ప్రతి పాఠశాలలో రాబోయే సంవత్సరాలలో కూడా కొనసాగుతుందని, అలాగే క్రమశిక్షణ తో కూడిన విద్యను అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులను మరియు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# హోలీ.. ఆనందాల కేళీ..!!

## - నేడు రంగుల పండుగ.. - మరక లేకుండా జీవిద్దాం

## - జాగ్రత్తలతో వేడుక జరుపుకోవాలని సూచన




**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పండుగ ఏదైనా దానికి ఒక ప్రత్యేకత ఉంది. ఒకటి రైతులదైతే మరొకటి బంధాలను తెలిపేది. అలాగే హోలీ సామాజిక పండుగ. దీని కి పూజలు, పునస్కారాలు లేవు. పిండి వంటల ముచ్చట అసలే లేదు. గుప్పెడు రంగును చేతిలో పట్టుకొని, ఆత్మీయులు, సన్నిహితులు, స్నేహితులపై చల్లుతూ గుండెల్లో ఉండే భావాలను, సంతోషాన్ని వ్యక్తం చేసే వేడుక. అయితే సింథటిక్ రసాయనాలను రంగులుగా ఉపయోగిస్తే కళ్లకు, శరీరానికి ప్రమాదమని వైద్యులు అంటున్నారు. తగిన జాగ్రత్తలతో పండుగ జరుపుకోవాలని సూచిస్తున్నారు. వసంతకాలంలో వచ్చే హోలీ పండుగ ప్రకృతి మార్పునకు చిహ్నం చెట్ల ఆకులు రాలిపోయి చిగురించే కాలం ఇది మోడు బారిన ప్రకృతి రంగుల పూలతో శోభాయమానంగా సింగారించుకొని వసంతున్ని స్వాగతిస్తుంది..హోలీ అంటేనే రంగుల పండుగ కుల, మత, పేద, ధనిక తారతమ్యాలు లేకుండా సమానత్వాన్ని చాటే పండుగే హోలీ పండుగ. పూర్వం ఈ పండుగను వసంత కామ మహోత్సవము అని పిలిచేవారు మనసులో దురహంకారాన్ని కాముడీ రూపంలో దగ్ధం చేసే పండుగగా.. ప్రకృతి మనిషికి మంచి నేస్తాన్ని చూపే వర్ణ చిత్రంగా హోలీ పండుగను జరుపుకుంటారు. ఈ పండుగను ప్రతి ఏడాది పాల్గున శుద్ధ పౌర్ణమి రోజు జరుపుకుంటారు. ఈ రోజు ఊరువాడ, పిల్లా పెద్ద ఆనందోత్సవాల కేరింతల మధ్య రంగుల చల్లుకుంటూ మునిగితేలుతారు. పండుగ ఏదైనా దానికి ఒక ప్రత్యేకత ఉంటుంది. ఒకటి రైతులదైతే మరొకటి బంధాలను తెలిపేది. అలాగే హోలీ సామాజిక పండుగ దీనికి పూజలు పురస్కారాలు లేవు పిండివంటల ముచ్చట అసలే లేదు గుప్పెడు రంగును చేతిలో పట్టుకొని ఆత్మీయులు సన్నిహితులు స్నేహితులపై చల్లుతూ, పూస్తూ గుండెల్లో ఉండే భావాలను సంతోషాన్ని వ్యక్తం చేసే వేడుక హోలీ పండుగ. హోలీ వేడుకలకు తెలుగు ప్రజలు ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నారు కలెక్టర్..అయిన బంట్రోతైన.. రంగులు చల్లుకొని అభినందనలు తెలుపుకుంటారు అదే హోలీ ప్రత్యేకత.



### హోలీ వెనుక పురాతన గాథ.

రాక్షస రాజైన హిరణ్యకషపుడు బ్రహ్మ వరముతో విష్ణుమూర్తి మీద కోపముతో హద్దులు మరచి దేవతలను, మునులను అనేక రకాలుగా హింసించేవాడు. దీంతో విష్ణుమూర్తి ప్రభావముతో హిరణ్యకశుపునికి ప్రహ్లాదుడు జన్మిస్తాడు. అనుక్షణం హిరణ్య కశిపుని శత్రువైన విష్ణుమూర్తిని ద్యానించేవాడు ఇది ఇష్టం లేని హిరణ్య కశపుడు అనేక రకాలుగా ప్రహ్లాదుని చంపాలని ప్రయత్నించి విఫ్లమవుతాడు. మరో ప్రయత్నంగా తన చెల్లెలైనా హోలీకను ప్రహ్లాదున్ని చంపడానికి పంపుతాడు. ప్రహ్లాదుడు తనను రక్షించమని విష్ణుమూర్తిని వేడుకోగా విష్ణువు ప్రభావంతో హోళిక మరణిస్తుంది. హోలిక మరణించినందుకు గుర్తుగా ఆనందోత్సవాలతో హోలీ జరుపుకుంటారని పురాణ గాథల్లో ప్రచారంలో ఉంది.

### రసాయనక రంగులతో జాగ్రత్త.

హోలీని సహజ రంగులకు బదులు రసాయనిక(కృత్తిమ) రంగులు వాడడం వల్ల అనర్ధాలు వస్తాయని పదేపదే పలుమార్లు వైద్యులు హెచ్చరిస్తున్నారు. ప్రతి ఏడాది కృత్తిమరంగుల మూలంగా ఇబ్బందులు కొని తెచ్చుకునే వారి సంఖ్య పెరుగుతూనే ఉంది. ప్రమాదకర రంగులను వాడకుండా ప్రభుత్వం నిషేధించాలనే డిమాండ్ ఉంది. ఆచరణలో సాధ్యమా అనే ప్రశ్న కూడా వినవస్తుంది. కృత్తిమ రంగుల మూలంగా జరిగిన నష్టం గూర్చి ప్రచారం జరిగితే కష్టమేమీ కాదు.మెరిసే గుణం కలిగిన రంగుల్లో గాజుపొడి, మైకా కలిపి చల్లడం వల్ల చూపు మందగించే ప్రమాదము లేకపోలేదని మార్కెట్లో ప్రస్తుతం రసాయనక రంగులు దొరుకుతున్నాయని వాటిలో గాజుపొడి, ఆమ్లాలు, ఖనిజాలు ఉండడం వలన చర్మవ్యాధులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు సోకే ప్రమాదం అధికంగా ఉంది.

### బంధాలు బలపడతాయని విశ్వాసం.

శ్రీకృష్ణుడు బృందావనంలో గోపికలతో రంగులు, తీరొక్కపూలతో హోలీ జరుపుకున్నట్లు పురాణాల్లో ఉంది. అదేవిధంగా శ్రీరాముడు తన రాజ్యంలోని పసివారిని హోలీకా అనే రాక్షసి సంహరించేదని ఆమెను ప్రసన్నురాలిని చేసుకోవడానికి ఆమెను పూజించి ఉత్సాహవం చేయమని ఆదేశించేవాడని ఓ కథలో ఉంది. హోలీ రోజు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకోవడం వల్ల సౌభాగ్యాలు ప్రేమలు వెల్లివిరిసి అనుబంధాలు బలపడతాయని ప్రగాఢ విశ్వాసం.

### సహజరంగులే శ్రేయస్కరం.

ఈ సీజన్లో మోదుగు పూలు విరివిగా పూస్తాయి ఆ పూలను సేకరించి వేడి నీటిలో ఉడకపెట్టి వడకడ తారు ఇలా.. వచ్చిన ఎరుపు కాషాయ రంగు నీళ్లను చిన్న పెద్ద అనే లేకుండా చల్లుకుంటే ప్రమాదం ఏమి ఉండదు. ప్రకృతి నుంచి లభించే ఆకులు, పూరెక్కళతో తయారుచేసిన రంగులతో హోలీ జరుపుకుంటే చర్మం మృదువుగా ఉంటుంది. రుతువుల మార్పిడి కారణంగా బ్యాక్టీరియా వైరస్ లను అదుపులో పెట్టేందుకు పసుపు రంగు ఎంతగానో ఉపయోగపడుతుంది. హోలీ రోజు కోపతాపాలకు తావు లేకుండా క్షమాగుణముతో అందరు వ్యవహరించడమే ప్రత్యేకత. ప్రకృతి నుండి వచ్చే సహజ సిద్ధమైన రంగు వాడటం ఎంతో మేలని పర్యావరణ ప్రేమికులు వైద్యులు సూచిస్తున్నారు. డాక్టర్లు రంగులను కంట్లపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతూనే ఉన్నారు.

### పాటించాల్సిన జాగ్రత్తలు.

హోలీ వేడుకల్లో రంగులు కళ్ళకు హాని కలిగించకుండా రక్షణ కవచాలు, అద్దాలు, మాస్కులు ధరించడం శ్రేయస్కరం. కళ్ళల్లో రంగు పడి మంట రావడం, నీరు రావడం, కళ్ళు ఎరుపెక్కడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే కంటి వైద్యుడిని సంప్రదించాలి. రసాయనాలతో శరీరానికి ఏదైనా ప్రమాదం సంభవిస్తే వైద్యుడిని సంప్రదించి చికిత్స చేయించుకోవాలని వైద్యులు పేర్కొంటున్నారు. ముందుగా తలకు శరీరానికి నూనె రాసుకుంటే శుభ్రం చేసేటప్పుడు రంగులు సులభంగా తొలగిపోతాయి. గోరువెచ్చని నీటితో శరీరంపై పడిన రంగులను శుభ్రం చేసుకోవడం మంచిది. రంగులు చల్లుకున్నాక స్నానానికి వెళ్లి చెరువులోని నీటి కాలుష్యానికి కారకులు కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. సాధ్యమైనంతవరకు రంగులు కొనుగోలు చేసే టప్పుడు వాటి వివరాలను అడిగి తెలుసుకుని సాధ్యమైనంతవరకు నాణ్యమైన రంగులు కొనుగోలు చేయండి.

## ఉన్నత అధికారిని సన్మానించిన టీఎన్జీవో, టీజీవో నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్గా విధులు నిర్వర్తిస్తున్న అజ్మీర వినోద్ కుమార్ ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫుల్ అడిషనల్ చార్జిగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వినోద్ కుమార్ నీ మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో టీఎన్జీవో, టీజీవో నాయకులు కలిసినారు. ఈ సందర్భంగా పూల మొక్క ఇచ్చి వారికి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియపరిచినారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులందరికీ ముందస్తుగా హోలీ శుభాకాంక్షలు తెలియపరిచినారు చెడుపై మంచి విజయం సాధించిన రోజుగా భావించి ప్రజలందరూ హోలీ మన భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు లోతుగా పాతుకపోయినా శక్తివంతమైన పండుగని ప్రజలందరూ ఈ వేడుకలు ఉత్సాహంగా ఆనందంగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవోల జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీ చరణ్ కార్యదర్శి అరవింద్ రెడ్డి గూడ ప్రభాకర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు రాజేష్ భరద్వాజ్ రాజేశ్వరరావు మహేష్ అజయ్ రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు విజయ్ సత్యనారాయణ నాలుగో తరగతి ఉద్యోగుల కార్యదర్శి శంకర్ ఉద్యోగులు పాల్గొన్నారు.





## పోలీస్ కమిషనర్ ను కలిసిన ఎంఐఎం నాయకులు

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ జిల్లా నూతన పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన గౌస్ఆలం ను, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ కార్పొరేటర్లు కలిసి జిల్లా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పూల బొకే అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖకు తమ పార్టీ ద్వారా సహాయ సహకారాలను అందిస్తామని గులాం అహ్మద్ చెప్పారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా హలీం స్టాల్స్, హోటల్లు, రెస్టారెంట్లు, మిల్క్ హౌస్ లు, ఐస్ క్రీమ్ పార్లర్ లు, టీ స్టాల్స్, ఫ్రూట్ మార్కెట్ వెజిటేబుల్ మార్కెట్ కిరాణా షాపులు వంటివి రాత్రి వేళల్లో తెరిచి ఉంచేలా చొరవ తీసుకోవాలని సిపిని కోరారు. ఇఫ్తార్ వేళలో ట్రాఫిక్ పోలీసుల తనిఖీల నుంచి మినహాయింపు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై సిపి సానుకూలంగా స్పందించినట్లు గులాం అహ్మద్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ ఎంఐఎం నాయకులు బర్కత్ అలీ హాఫ్ ఇజ్ సయ్యద్ ఖాద్రి సమరుద్దీన్ ఇబ్రహీం శర్ఫుద్దీన్, అఖీల్ ఫిరోజ్, అలిబాబా, అజర్, మాజిద్ హుస్సేన్, వాజిద్ అలీ, అంజద్ ఖాన్, సాజిద్, కాజం ఖాన్, సమీ, యఖుబ్, అబ్దుల్లా ఖాన్, సుల్తాన్ మీర్జా, అమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను పరిశీలించిన అదనపు కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాములను గురువారం అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్ధేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోడౌన్ లను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని, ఎన్నికల సంఘానికి సమగ్ర నివేదికను పంపిస్తున్నామని తెలిపారు. ఈవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోడౌన్ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవిఎం గదులను, అక్కడ భద్రత ఏర్పాట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, ఏఓ సుధాకర్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.



# యోగా చాంపియన్ కు సన్మానం

**- అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి - జిల్లా కలెక్టర్ పమేల సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సీనియర్ నేషనల్ యోగాసన చాంపియన్షిప్ లో ఐదవ స్థానం కైవసం చేసుకున్న ఆమని పటేల్ జాపతిను జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఘనంగా సన్మానించారు. జాపతి ఆమని గత నెలలో కేరళలోని త్రివేంద్రంలో జరిగిన జాతీయ సీనియర్స్ యోగాసన ఛాంపియన్షిప్లో అద్వితీయంగా రాణించి ఐదవ స్థానం సాధించింది. ఈ సందర్భంగా గురువారం కలెక్టరేట్లో తెలంగాణ యోగ అసోసియేషన్ , కరీంనగర్ జిల్లా యోగ అసోసియేషన్ బాధ్యుల సమక్షంలో ఆమనిని ఘనంగా సన్మానించారు.



భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి అంతర్జాతీయ స్థాయికి ఎంపికవ్వాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కరీం నగర్ జిల్లా యోగా క్రీడాకారులు గత కొన్ని నెలలుగా అద్భుతమైన ప్రదర్శనతో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై రాణించడం సంతోషదాయకమన్నారు. ప్రతిభావంతులకు ప్రభుత్వం పక్షానా ప్రోత్సాహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన శాఖ అధికారి వి శ్రీనివాస్, తెలంగాణ యోగ అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, యోగా కోచ్ లు వి. కిష్టయ్య, గుంటి రామకృష్ణ , పి మల్లేశ్వరి, జె రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎండిపోతున్న పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలంటూ బిఆరెస్ నాయకుల ధర్నా

**సూర్య గంగాధర**

రాష్ట్రంలో ఎండిపోతున్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని గంగాధర మండలం బిఆరెస్మ నాయకులు గంగాధర మధురనగర్ఆ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. రైతుల సంక్షేమ ప్రభుత్వం అని రైతులకు రైతుబంధు పూర్తిగా ఇవ్వలేదని అన్నారు.రైతు రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో మాఫీ చేయలేదని రైతులకు మద్దతుగా తెలుపుతున్నామని అన్నారు. ఎండిన పంటలకు ఎకరాకు 25వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్రో చేశారు. రోడ్డు పై బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. పోలీసులు జోక్యం చేసుకొని నాయకులను అరెస్టు చేశారు. అరెస్టు చేసిన నాయకులను పోలీస్ స్టేషన్ కు తరలించారు.

**బిఆరెస్ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గృహ నిర్బంధం**

బిఆరెస్ నాయకులు ధర్నా చేస్తున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాల్గొనకుండా తన నివాసం లో పోలీసులు నిర్బంధించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులకు నీరు అందించాలని రైతుల పక్షాన పోరాటం చేస్తే నిర్బంధించడం ఏమిటని అన్నారు. బేషరుతుగా రైతుల పంటలకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బిఆరెస్ నాయకులు పాల్గొన్నారు. కాగా రైతుల సమస్యలు తీర్చాలని స్థానిక తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు.

## పెండింగ్ లో ఉన్న ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలి

**- సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి జాగిరి శ్రీనివాస్ గౌడ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గీతా కార్మిక కుటుంబాలకు పెండింగ్ లో ఉన్న ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలి 20 నెలలు బిల్లులను వెంటనే విడుదల చేయాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి జాగిరి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. 14 కోట్ల బకాయిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేయాలి. తాడి కార్పొరేషన్ ద్వారా గతంలో దెబ్బలు తగిలిన వారికి తక్షణ సహాయం కింద పదిహేను వేల చనిపోయిన వారికి దహన సంస్కారాల 25000 ఇవ్వటం లేదు తక్షణమే పునరుద్ధించాలి వృత్తిని ప్రోత్సహించి చెట్టు ఎక్కే ప్రతి గౌడ కార్మికునికి విడుదలవారీగా సేఫ్టీ కిడ్స్ రక్షణ కవచం అందరికీ ఒకే విడతలో పంపిణీ చేయాలి వనాల పెంపకానికి 560 జీవో ప్రకారం 5 ఎకరాల భూమి కేటాయించాలి. గీతా వృతిపై దాడులు చేస్తున్న నార్కోటిక్ పోలీసులు దాడులను ఆపాలి రోజు రోజుకు గీతా కార్మిక జీవితాలు అగోమ్య జీవితంతో చెలగాటం రాష్ట్రంలో ఏదో ఒక మూలకు గీతా కార్మికులు చెట్టుపై మరణించడం దీన్ని ప్రభుత్వం వెంటనే సేఫ్టీమోగులు విడుదల చేయాలి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ట్యాంక్ బండ్ మీద ఏర్పాటు చేయాలి అని అన్నారు.

## శ్రీ పాద కాలనీలో సిమెంటు రోడ్ల నిర్మాణం చేపట్టాలి

**- సిపిఎం పార్టీ డిమాండ్**

**సూర్య మంథని**



మంథని మున్సిపాలిటీ పరిధిలోని శ్రీపాద కాలనీలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా పేదలు శ్రీపాద కాలనీలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నా, ఇక్కడ కనీసం మట్టి రోడ్లు కూడ లేవని, వర్షాకాలంలో మోకాళ్ళ వరకు బురదలో నడవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. మంథని లో భవంతులు మరియు ధనవంతులు వున్న చోట రోడ్డుమీద రోడ్డు వేస్తూ, ప్రైవేట్ వెంచర్లలో రోడ్లు వేస్తూ కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్న పాలకులు, అత్యంత పేదలు ఉండే శ్రీపాద కాలనీ ప్రజలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారిన ప్రజల సమస్యలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి శ్రీపాద కాలనీలో సిమెంటు రోడ్లు వేసి స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పేదలను కలుపుకొని ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు గొర్రెంకల సురేష్ , బావు రవి , విరుగురాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం.

**- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన రైతు నక్కల రవి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని గోపగోని సారయ్య గౌడ్ తెలిపారు. గురువారంపెగడపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో నక్కల రవి అనే యువ రైతు ప్రమాదవశాత్తు మృతిచెందగా సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకువెళ్లి బాధిత కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సదయ్య, పెగడపల్లి మాజీ సర్పంచ్ సుజాత రమేష్ పాల్గొన్నారు.

## శానిటేషన్ పనులను పర్యవేక్షించిన జిల్లా పంచాయతీ అధికారి.

**సూర్య పాలకుర్తి.**



మండలంలో జరుగుతున్న స్పెషల్ సానిటేషన్ పనులను జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య గురువారం మండలంలో పర్యవేక్షించారు. ముందుగా ఆయన బసంత నగర్ లో జరుగుతున్న పనులను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు అనంతరం ఆయన కన్నాల జీడి నగర్ పుట్నూరు గ్రామపంచాయతీలో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు. శానిటేషన్ విషయంలో ఎక్కడ కూడా లోటుపాట్లు ఉండకూడదని ప్రజలు ఎవ్వరు కూడా ఇబ్బందుల పాలు అవ్వకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. కాలువలను శుభ్రం చేయడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ ఏర్పాటు వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని డిపిఓ వీరబుచ్చయ్య అన్నారు. సెగ్రిగేషన్ షెడ్లను వైకుంఠధామాలను కూడా సందర్శించి ఆయన పలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణాచారి ఎంపిఓ సుదర్శన్ తో పాటు ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వృద్ధురాలు మృతి

**సూర్య చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని కుమ్మరివాడకు చెందిన తాళ్లపల్లి అమృతవ్వ(70) ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్ ఐ గొల్లపల్లి అనూష తెలిపిన వివరాలు ప్రకారం తన కుమారుల భూమి గొడవల కారణంగా మనస్థాపంతో జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కి చీరతో ఉరి వేసుకొని మృతి చెందినట్లు తెలిపారు.మృతురాలి చిన్న కుమారుడు తాళ్లపల్లి సంతోష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డెడ్‌బాడీ ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## పోగొట్టుకున్న మొబైల్ ను కడప నుండి తెప్పించిన పోలీసులు..

**సూర్య- పెద్దపల్లి రూరల్**



మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన శేఖర్ మొబైల్ ఫోన్ నాలుగు నెలల క్రితం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో శేఖర్ పోగొట్టుకోగా పెద్దపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పెద్దపల్లి పోలీసులు ఆ ఫోను సి ఆర్ పోర్టల్ యాప్ తో ట్రేస్ ఔట్ చేయగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప లో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఆ మొబైల్ ను తెప్పించి పెద్దపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై మల్లేష్ ఆధ్వర్యంలో రంగాపూర్ గ్రామ నివాసి శేఖర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ ఎవరైనా మీ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని ఫిర్యాదు చేసిన చొ సి ఆర్ పోర్టల్ ద్వారా సేకరించి పోగొట్టుకున్న బాధితులకు అందజేయడం జరుగుతుందని అన్నారు.. మీ మొబైల్ చెడిపోతే స్క్రాప్ లో అమ్మడం లేదా బయట వ్యక్తులకు అమ్మడం లాంటిది చేయవద్దని సైబర్ నేరాల బారిన పడే అవకాశం ఉందని అన్నారు.

## ఘనంగా ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ ఎస్సి కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయురాలు కోయల్ కార్ స్వప్న అధ్యక్షతన పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్, కాంప్లెక్స్ హెచ్ ఎం నరెడ్ల సునీత లు పాల్గొని మాట్లాడుతూ పాఠశాలలో నలుగురు ఉపాధ్యాయురాళ్లు పాఠశాల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తున్నారని అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు బాలబాలికలను క్రమం తప్పకుండ బడికి పంపించాలని, హాజరు శాత%శీ% పెంచాలని, ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయుని బృందం 5వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను అందించారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునిలు ఎం మాధవి , సి హెచ్ శైలజ, సి హెచ్ భారతి, ఏ ఏ పి సీ ఛైర్మెన్ ఓ. శ్రీజా మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

**ఇనుముల కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ సుగుణ కుమారి**

**సూర్య మంథని**



గత నెలలోఆకస్మికంగా మృతి చెందిన ఇనుముల సతీష్ తండ్రి ఇనుముల శంకరయ్య నెల మాసికం రోజు సందర్భంగా పెద్దపల్లి మాజీ ఎం. పి. డాక్టర్ చెలిమల సుగుణ కుమారి వారి కుటుంబాన్ని పరామర్శించారు. శంకరయ్య మృతికి గల కారణాలు తెలుసుకొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం. పి. తో పాటు డాక్టర్ మార్వాక రాజేంద్ర ప్రసాద్ ,మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పట్ల శ్రీనివాస్ తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.

**సూర్య పాలకుర్తి**

పాలకుర్తి మండలం బసంత్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గద్దల మహేందర్ మృతి పట్ల తోటి విద్యార్థులు పూర్వ విద్యార్థులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. అల్ట్రాటెక్ సిమెంటు కంపెనీ గుర్తింపు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి దాడి మహేష్ నేతృత్వంలో 71 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాటిపాముల రమేష్, కన్నం కనకయ్య మామిడిపల్లి ఎల్లయ్య కడారి శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శరీర దృఢత్వానికి తోడ్పడతాయి

**- యాక్టింగ్ జనరల్ మేనేజర్ విజయ ప్రసాద్**

**సూర్య సెంటినరీ కాలనీ**



క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శరీర దృఢత్వానికి తోడ్పడతాయని మందమర్రి ఏరియా యాక్టింగ్ జనరల్ మేనేజర్ విజయ ప్రసాద్ అన్నారు. వర్క్ పీపుల్ స్పోర్ట్స్ %డ% గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 60వ క్రీడా వార్షికోత్సవం సి.ఈ.ఆర్ క్లబ్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాక్టింగ్ జనరల్ మేనేజర్ విజయ ప్రసాద్ హాజరై మాట్లాడారు. సింగరేణి సంస్థ సి %డ% ఎం.డి బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు కళాకారులు కోల్ ఇండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని, సీనియర్ క్రీడాకారులు సంస్థలు పనిచేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని అన్నారు. ఈ క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శరీర దృఢత్వానికి తోడ్పడతాయని వారన్నారు. ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారు అవుతారని అన్నారు. అనంతరం మందమర్రి ఏరియా, కోల్ ఇండియా స్థాయిలో మెడల్స్ సాధించిన కళాకారులకు,క్రీడాకారులకు, సన్మానం చేసి బహుమతులు అందజేశారు. అదేవిధంగా డిపార్ట్మెంటల్ స్థాయిలో నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ఐ.టి.యు.సి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, మందమర్రి ఏరియా సీ.ఎం.ఓ ఏ.ఐ ప్రెసిడెంట్ రమేష్, డి.వై.పి.ఎం మైత్రేయ బందు , క్రీడల గౌరవ కార్యదర్శి ఎం.కార్తీక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ, శాఖ శ్రీను, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ధర్మకర్తల మండలి కమిటీ నియామకం

**సూర్య ధర్మపురి**

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ధర్మకర్తల మండలినీ నియమిస్తూ ప్రభుత్వం నుండి గురువారం ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులుగా ఎదులా పురం మహేందర్, బాదినేని వెంకటేష్, బొల్లారపు పోచన్న, గుడ్ల రవీందర్, జక్కు రవీందర్, కొమురెల్లి పవన్ కుమార్, మందుల మల్లేష్, నేదునూరి శ్రీధర్, రాపర్తి సాయికిరణ్, సంబేట తిరుపతి, స్తంబంకాడి గణేష్, వొజ్జల సౌజన్య, అవ్వ సుధాకర్ లను ధర్మకర్తల మండల సభ్యులుగా నియమించి నట్లు ప్రభుత్వ ఉత్తర్వులలో తెలిపారు. ఈ సందర్భంగా తమను ధర్మకర్తలు గా నియమించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ధర్మకర్తల మండలి సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.



## ఎపీఎల్ క్రికెట్ మ్యాచ్ ప్రారంభించిన సురభి నవీన్

**సూర్య కోరుట్ల రూరల్**

ఎపీఎల్ ఐలాపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఎస్, ఎన్, కే, వారియర్స్ మరియు ఆర్, ఆర్, ఆర్, ఇరు జట్టులకు శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ వారితోపాటు బీజేపీ,బీజేవైయం, నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## మేడిపల్లి లో జాగృతి అధ్యక్షురాలు జన్మదిన వేడుకలు

**సూర్య మేడిపల్లి**

మండల జాగృతి ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను గురువారం రోజు మేడిపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజక వర్గ జాగృతి కన్వీనర్ రాజేందర్ రావు,మేడిపల్లి మండల జాగృతి కన్వీనర్ బొంగొని మల్లేశం గౌడ్,యువజన విభాగం కో కన్వీనర్ ఒద్దినేని వెంకటేష్,జాగృతి సీనియర్ నాయకులు కడతాల వెంకటేష్,మండల యువజన కన్వీనర్ బుస రాకేశ్,మేడిపల్లి మాజీ ఎంపీటీసీ మకిలి దాసు,గ్రామ శాఖ ప్రెసిడెంట్ దేశవేని కృష్ణ,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ రావు,నాంచరి రాజేందర్,దురుషెట్టి లక్ష్మణ్,శ్యామ్,పరమేష్,సాయి,జలంధర్ గౌడ్,శేఖర్,నాగరాజు,ప్రవీణ్,చిట్యాల రాజేందర్,రాములు, గుండోజి కరుణాకర్,యేసు,తాండ్ర మధు లు పాల్గొన్నారు.

## ముందస్తు హొళి వేడుకలు

**సూర్య రుద్రంగి**

మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు హొళి సంబరాలను గురువారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయునిలు, విద్యార్థులు ఒకరికి ఒకరు వివిద రంగుల చల్లుకొని విద్యార్థులకు హొళి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ దేశమంతా సమైక్యంగా నిర్వహించుకునే పండగ హొళి అన్నారు. హొళి వేడుకల్లో విద్యార్థులు ఎటువంటి హానికరమైన రంగులు వాడకుండా పండుగ జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ పంచాయతీ కార్మిక నూతన కమిటీ ఎన్నిక...

**- అధ్యక్షులుగా న్యాత నర్సయ్య - కార్యదర్శిగా మంత్రి వినీత్**

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలంలో సీఐటీయూ అనుబంధం గ్రామ పంచాయతీ కార్మిక సంఘం నూతన కమిటిని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గణేష్ , డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్ కుమార్ నూతన కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షులు న్యాత నర్సయ్య,కార్యదర్శి మంత్రి వినిత్ ఉపాధ్యక్షులుగా వేముల శారదా,లాద్ధురి నర్సయ్య, సహాయ కార్యదర్శిలుగా మల్లేశం,రమేష్,కోశాధికారి తాటాకరి పూజా, కట్కూరి నర్సవ్వతో కూడిని 9మందితో ఎన్నికైనట్లు తెలిపారు. భవిష్యత్లో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తామని అన్నారు. ప్రభుత్వం పెండింగ్ లో వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చేయకపోతే ఉద్యమలు ఉద్రత్వం చేస్తామని అన్నారు.



## నిరుపేద కుటుంబానికి కుట్టు మిషన్ అందజేత

**సూర్య కరీంనగర్ టౌన్**

మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి కుట్టు మిషన్ ఇవ్వడం జరిగింది. ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ వారి యొక్క కుటుంబ పోషణకు అవసరాల నిమిత్తం తను కోరగా ఈ కుట్టు మిషన్ ఇవ్వడం జరిగింది. గురువారం శ్రీవాణి పుట్టినరోజు సంద॔ర్భంగా ఈ కుట్టు మిషన్ ఇవ్వడం జరిగింది. ఇలా నిరుపేదలకు ఎప్పుడు మా సంస్థ ముందుంటు నిరుపేదలకు నాకు తోచిన సహాయ సహకారాలు ఎప్పుడు చేస్తూ ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## వికాస్ డిగ్రీ పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఫుడ్ ఫుడ్ ఫెస్టివల్

**సూర్య సిరిసిల్ల టౌన్**

స్థానిక వికాస్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల వారి ఆధ్వర్యంలో లహరి గ్రాండ్ ఫంక్షన్ హాలులో ఫుడ్ ఫెస్టివల్,ట్రెడిషనల్ డే నిర్వహించారు. సిరిసిల్ల వికాస్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్, ట్రెడిషనల్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి జిల్లా న్యాయ సేవదికార సంస్థ సెక్రటరీ రాధిక జైస్వాల్,గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు చేసిన నాటి ఆహార పదార్థాలు జొన్న గటక,మక్క గటక,జొన్న రొట్టెలు, మక్క రొట్టెలు,కుడుములు,రాగి సంకటి,లాంటి వివిధ వంటకాలను పరిశీలించి అందులో ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గుగ్గిళ్ళ జగన్ గౌడ్,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల సవాలు ఏమైంది ?

**- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు: తాళ్లపల్లి శేఖర్ గౌడ్**

**సూర్య - మానకొండూర్ :**

బుధవారం మీడియా సమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్ సవాలును స్వీకరించి మానకొండూరులోని గడి ముందు హనుమాన్ గుడి వద్దకు ఉదయం 11 గంటలకు మానకొండూర్ సొసైటీ చైర్మన్ ,వైస్ చైర్మన్ తో వెళ్లి ఎదురు చూసామని కాంగ్రెస్ నాయకులు ఎవరు రాలేదని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సవాలను స్వీకరించు అని సవాలు విసిరిన వారు ఎవరు కూడా ఇక్కడికి రాలేదని శేఖర్ గౌడ్ అన్నారు. అధికార పార్టీ నాయకులు చేసిన ఆరోపణలలో ఎలాంటి నిజం లేదు కనుకనే మేము హనుమాన్ గుడి వద్దకు వచ్చి ఎదురుచూడడం జరిగిందన్నారు. మేము ఎప్పుడు కూడా వ్యక్తిగతంగా విమర్శలు చేయలేదని కానీ కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని అన్నారు. అధికారం ఎప్పుడూ ఎవరికీ శాశ్వతం కాదని అది గమనించాలన్నారు. తన 25 సంవత్సరాల రాజకీయ జీవనంలో మండల ప్రజలకు తనకు ఏదో ఒక స్థానం కల్పిస్తున్నారని, తన గురించి వారికి పూర్తిగా తెలుసన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి మీరు డబ్బులు తీసుకున్నారని నేను ఆరోపణ చేయలేదని మీకు దగ్గరగా సన్నిహితంగా ఉండే ఓ విలేఖరి పత్రికలో రెండో తరగతి చదువుతున్న వ్యక్తికి మరియమ్మకు రెండు గుంటలు, 10 లక్షలు అనే వార్త వచ్చింది. మీ నాయకులే అంటున్నారని నేను చెప్పాన తప్ప డబ్బులు తీసుకున్నారని నేను ఆరోపణ చేయలేదన్నారు. ఇకనైనా వ్యక్తిగత విమర్శలు మానుకొని మండల అభివృద్ధిపై దృష్టి సారించాలని శేఖర్ గౌడ్ అన్నారు. ఈ సమావేశంలో శాతరాజు యాదగిరి, రామంచ గోపాల్ రెడ్డి, నెల్లి మురళి, పిట్టల మధు, గుర్రం గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, రఘు తదితరులు ఉన్నారు.

## విశ్వశాంతి లో ఉత్సాహంగా ముందస్తు హోలీ సంబరాలు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు హోలీ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థినీ,విద్యార్థులు అందరూ తమ తోటి స్నేహితులతో ఎంతో ఆనందోత్సహాలతో రంగులు పూసుకుంటూ కేరింతలు కొట్టారు. పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ హోలీ పండుగ అనేది పురాణాల ప్రకారం హోలికా అనే రాక్షసి మంటల్లో మాడి మసైపోయిన సందర్భంగా హోలీ జరుపుకుంటారనీ ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ ఉపాధ్యాయులు మహేష్ రంజిత్,చారు, సంజన,శృతి,ఇందుజమనీషా,రజిత అపర్ణ,మమత,శ్రీజ,ప్రత్యూష, మమత,రాజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య - మానకొండూర్ :**

మాజీ మంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేసినందుకు నిరసనగా మానకొండూరులో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతిపక్షాలను ఎదుర్కొనే దమ్ము లేక ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేశారన్నారు. రైతుల గురించి మాట్లాడితే సస్పెండ్ చేయడమేంటని ప్రశ్నించారు. మీరు చెప్పే అబద్ధాలను మీ దొంగ ఆరు గ్యారంటీల పైనా ప్రజల గొంతుకగా నిలదీసినందుకు సస్పెండ్ చేస్తారా,ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి పైన ఉన్న సస్పెన్షన్ ఎత్తివేయాలి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లి మురళి, పిట్టల మధు, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, గుర్రం కిరణ్ గౌడ్, దండు రాములు, పిండి సందీప్, బోద శేఖర్,తదితరులు ఉన్నారు..